వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
బుధవారం 13, డిసెంబర్ 2023
16 పేజీలు



# బాలికలు దేన్నైనా సాధించగలరు



16లో...

**ఆత్మస్థైర్యాన్ని పెంపొందించుకోవాలి**
**ఆడపిల్లల చదువు దేశ ప్రగతికి మెట్టు**
**వరంగల్ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య**

*ప్రభాతవార్త ప్రతినిధి,వరంగల్*

బాలికలు ఆత్మస్థైర్యాన్ని పెంపొందించుకోవాలని, ఆడపిల్లల చదువు దేశ ప్రగతికి మెట్లు అని, వారు దేన్నైనా సాధించగలని వరంగల్ కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు.

## కూడా కార్పొరేషన్ అధికారుల అండదండలతోనే భూకబ్జాదారులు....

8 పేజీలో...


# రెచ్చిపోతున్నారా ?



- బఫర్ జోన్‌లో నిర్మాణాలు చేపట్టిన కన్నెత్తి చూడని కూడా అధికారులు
- వార్త వరుస కథనాలకు స్పందించిన ఆర్డీవో
- హన్మకొండలో కబ్జా భూములను పరిశీలించాలని ఎంఆర్వోకు ఆదేశాలు

*ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:*

హన్మకొండ హంటర్ రోడ్డు జూపార్కు ఎదురుగా గల మేయిన్ రోడ్డుకు ఆనుకొని ఉన్న సర్వే నెంబర్ 964 ప్రభుత్వ గుట్ట భూముల్లో రాత్రికి రాత్రే వెలిసిన కమర్షియల్ అక్రమ షెడ్ల నిర్మాణ స్థలం మొత్తం బఫర్ జోన్‌గా ప్రభుత్వం ప్రకటించింది. బఫర్ జోన్‌లో నిర్మాణాలు చేపడు తున్నప్పటికి కూడా కార్పొరేషన్ అధికారుల అండదండలతోనే కబ్జా దారులు రెచ్చి పోతున్నారని హన్మకొండ నగర ప్రజల నుండి విమర్శలు



వివరాలు 8 లో..

- ఇప్పటికే ఆలస్యం అయ్యిందని అధికారులు ఉరుకులు, పరుగులు
- ముఖ్యంగా ఐదు పనులపై పరిశీలన
- మంత్రి సీతక్క జాతరపై సమీక్షతో కదలిన కలెక్టర్, ఐటీడీఏ పీవో
- జాతర పరిసరాల్లో పర్యటించిన పరిశీలన నిధులు మంజూరే ఇక ఆలస్యం

## మేడారం జాతరకు

# వేళాయే..



వివరాలు 2 లో..

*మేడారం, ప్రభాతవార్త :*


వచ్చే ఏడాది ఫిబ్రవరిలో జరిగే జాతరకు సమయం ఆసన్నమైంది. ఇప్పటికే పొరుగు రాష్ట్రషాల నుండి వేలాది మంది భక్తులు వస్తున్నారు. భక్తులతో జాతర పరిసరాలు కిక్కిరిసిపోతున్నాయి. చెట్ల కిందనే కాకుండా భక్తులకు కేటాయించిన విడిది గృహాలు సైతం నిండిపోతున్నాయి. భక్తులకు తగినట్లుగా సౌకర్యాలు లేకపోవడంతో ఇబ్బందుల పాలు అవుతున్నారు. త్రాగు నీరు సౌకర్యం లేక పస్ర, ఏటూరునాగారం ప్రాంతాల నుండి మినరల్ వాటర్ ప్రాంతం నుండి త్రాగునీటిని తెచ్చుకుంటున్నారు. అంతేకాకుండా దేవతలకు మొక్కులు సమర్పించే ముందు జంపన్నవాగులో పుణ్యస్నానాలు చేస్తుంటారు. కానీ జంపన్నవాగులో మీటర్ లోతునే నీళ్ళు ఉండడంతో వేలాది మంది భక్తులకు నీళ్ళు సరిపోవడం లేదు. దీనితో ఈ ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు మాత్రం భక్తుల సౌకర్యంపై దృష్టి పెట్టిన దాఖలాలు లేవంటున్నారు. మైనర్ ఇరిగేషన్ శాఖ అధికారులు ఇప్పటికైనా దృష్టి పెట్టి నల్లాలను, స్నానాల గదులను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్, ఐటిడిఏ పీవో అంకిత్‌లు అధికారులను ఆదేశించారు. మేడారం సందర్శించిన తరువాత ఐటిడిఏ క్యాంపు ఆఫీసులో ఆయా శాఖ అధికారులతో మ్యాప్ ద్వారా చేపట్టబోయే పనులను తెలుసుకున్నారు. ఇంజనీరింగ్ శాఖ రోడ్ల భవనాల శాఖ, ఆర్ అండ్ బీ శాఖ, మిగతా రెండు శాఖలు తాము చేపట్టబోయే పనులను మ్యాప్ ద్వారా ఐటిడిఏ పీవోకు వివరించారు.

**ఇప్పటికే ఆలస్యం అయ్యింది ...** జాతరపై సమీక్షలు చేపట్టకపోవడంతో వెనుకబడినట్లుగా అయ్యింది. ఇప్పటికే ఆలస్యం అయ్యిందని ఆయా శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. జిల్లా కలెక్టర్ ఐటిడిఏ పీవో పలు శాఖల అధికారులను పురమాయించారు. ముందస్తు ఎన్నికల వలన చాలా కాలం ఆలస్యం అయ్యిందని ఆలోచనలో పడ్డారు. అయినప్పటికి మరికొన్ని శాఖల అధికారులే

## దారి మళ్లుతున్న....

# వంటగ్యాస్

2 లో..



- వ్యాపార అవసరాల కోసం డొమెస్టిక్ సిలిండర్లు
- పెద్ద హోటళ్లు, స్వీట్స్ షాపులలో యధేచ్ఛగా వినియోగం
- పట్టించుకోని అధికారులు

*పరకాల- ప్రభాతవార్త:*

సబ్సిడీ గ్యాస్ దారి మళ్లుతోంది. గృహావసరాలకు మాత్రమే వినియోగించాల్సిన డిమోస్టిక్ సిలిండర్లు వ్యాపార అవసరాలకు తరలిపోతున్నాయి. పరకాల డివిజన్ వ్యాప్తంగా పెద్ద పెద్ద హోటల్లు, ఇతర వ్యాపార సంస్థల్లో వంట అవసరాల కోసం డొమెస్టిక్

## మహిళల ప్రయాణ సౌకర్యాలను తనిఖీచేసిన...

# జిల్లా కలెక్టర్

వివరాలు 16 లో..



*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

జనగామ పట్టణంలోని ఆర్‌టీసీ బస్టాండ్‌లో బస్సులో ప్రయాణిస్తున్న మహిళల ప్రయాణ సౌకర్యాలను జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్‌టీసీ బస్సుల్లో ప్రయాణించే మహిళలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రయాణం కొనసాగించేందుకు ఆర్‌టీసీ అధికారులు, సిబ్బంది చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ శివలింగయ్య తెలిపారు. ఈసందర్భంగా జనగామ పట్టణంలోని ఆర్‌టీసీ

# దారిమళ్లుతున్న వంట గ్యాస్

మొదటి పేజీ తరువాయి



డొమెస్టిక్ సిలిండర్లనే వినియోగిస్తున్నా అధికార యంత్రంగం పట్టనట్టు వ్యవహరిస్తోంది. సామాన్య, మధ్య తరగతి కుటుంబాల్లో గ్యాస్ వినియోగం తక్కువగా ఉండటాన్ని వ్యాపారులు తమకు అనుకూలంగా మలుచుకుంటున్నారు. డొమెస్టిక్ లబ్ధిదారులకు అవసరం లేకున్నా వ్యాపారులు వారికి డబ్బులు ఇచ్చి అదనపు సిలిండర్లకు బుక్ చేస్తున్నారు. ఈ విధంగా ఒక్కో డొమెస్టిక్ సిలిండర్లు వినియోగిస్తున్నారు. గ్యాస్ కంపెనీలకు చెందిన కొందరు ఇందుకు సహకరిస్తున్నారన్న ఆరోపణు వినిపిస్తున్నాయి. 14.2 కిలోల డొమెస్టిక్ గృహావసరాలకు సిలిండర్ రూ. 1000లకు గాను సబ్సిడీగా వినియోగదారుని బ్యాంక్ అకౌంట్‌లో రూ.260లు జమ చేస్తున్నారు. ఈ మేరకు గృహావసరాలకు ఇచ్చే గ్యాస్‌కిలో సుమారు రూ.35 వరకు ఉంది. వాణిజ్య అవసరాలకు సంబంధించిన కమర్షియల్ సిలిండర్లకు ఈ రాయితీ వర్తించదు. 19 కేజీల కమర్షియల్ సిలిండరు ధర సుమారు 2100 లు వరకు ఉంది. ఈ మేరకు కిలో రూ.80 వరకు ఉంది. పూర్తి మొత్తాన్ని చెల్లించి వ్యాపారులు సిలిండర్లనే వాడాలి. డొమెస్టిక్ సిలిండర్లు సబ్సిడీపై తక్కువ ధరకే లభిస్తుండటంతో పలు పెద్ద హోటళ్లు, స్వీట్స్ షాపులు, బేకరీల్లో గుట్టుచప్పుడు కాకుండా వీటి వినియోగం యథేచ్ఛగా సాగి పోతుంది. సబ్సిడీ రూపంలో ప్రభుత్వానికి ఆర్థికంగా ఎంతో నష్టం వాటిల్లుతున్నా పౌర సరఫరాల అధికారులు నామమాత్రపు దాడులతో సరిపెడుతున్నారని పలువురు విమర్శిస్తున్నారు. పెద్ద పెద్ద హోటళ్ల వారు అధికారులకు ముడుపులు ముట్టజెప్పుతున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. పూర్తి స్థాయిలో చర్యలు తీసుకోవడం ద్వారా గృహావసరాల సిలిండర్లు దారి మళ్లకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరు తున్నారు.

## మంత్రి సీతక్కను కలిసిన
# తీన్మార్ మల్లన్న టీం

**రాష్ట్ర కమిటీ సభ్యుడు, జిల్లా అధ్యక్షుడు అచ్చునూరి కిషన్**

ములుగు, డిసెంబర్ 12, ప్రభాతవార్త :



పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్కను తీన్మార్ మల్లన్న టీం రాష్ట్ర కమిటీ సభ్యుడు, ములుగు జిల్లా అధ్యక్షుడు అచ్చునూరి కిషన్ మంగళ వారం హైదరాబాద్‌లో మర్యాద పూర్వ కంగా కలిసి పుష్ప గుచ్ఛం, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కుక్కల నాగరాజు, వర్కింగ్ ప్రసిడెంట్ బండి మధు, ఉపాధ్యక్షులు బానోత్ లక్ పతి, బొమ్మకంటి రమేష్, బండి రమేష్, మాలోతు యాకరాజు తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మమ్మ మృతికి ఎమ్మెల్యే వేముల ఘన నివాళి

చిట్యాలరూరల్, డిసెంబర్ 12, ప్రభాతవార్త:

చిట్యాల మండలంలోని ఏపూర్ గ్రామానికి చెందిన మార్కెట్ కమిటి డైరక్టర్ కొండే శ్రీశైలం, కొండే వెంకటేష్ మాతృమూర్తి కొండే లక్ష్మమ్మ అనారోగ్యంతో మృతిచెందింది. మంగళవారం విషయం తెలుసుకున్న నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆ గ్రామంలోని లక్ష్మమ్మ నివాసానికి వెళ్ళి మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలిపారు. నగదును ఆర్థిక సహాయంగా అందజేశారు.





వెంకటేష్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే వేముల

మండలంలోని ఏపూర్ గ్రామానికి చెందిన పాలెం వెంకటేష్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి ఓ ఆసుపత్రిలో చికిత్స పొంది, ప్రస్తుతం ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు. మంగళవారం ఆ గ్రామానికి వచ్చిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం బాధితుడు వెంకటేశ్ ఇంటికి వెళ్ళి పరామర్శించారు. ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వైద్యుల సలహాలు పాటిస్తూ త్వరగా కోలుకోవాలని సూచించారు. అనంతరం వైద్య ఖర్చుల నిమిత్తం నగదును ఆర్థిక సహాయం అందజేశారు. ఆయా కార్యక్రమంలో మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ కాటం వెంకటేశం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీనరసింహ, మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్నవెంకటరెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు పాలెం కృష్ణ, ఉపసర్పంచ్ సుర్వి లింగస్వామి, సీనియర్ నాయకులు తాటి రవీందర్, మాజీ సర్పంచ్ గడకారి సైదులు, కోశాధికారి బండ శేఖర్ , నాయకులు గోపగోని సత్తయ్య, పాలెం అంజయ్య, పాలెం వెంకటేశ్, బండ రమేష్, బండ మహేష్, బాతరాజు శ్రీను, మందుల కిష్టయ్య, ఎరసాని సైదులు, మందుల సత్తయ్య, మందుల జంగయ్య, గోపగోని మల్లయ్య, కూరాకుల యాదయ్య తదితరులు ఉన్నారు.

## ఆరోగ్య సమస్యలు పరిష్కరించే
## లక్ష్యంతో సమగ్ర వైద్య శిబిరాలు

గణపురం, డిసెంబర్ 12, ప్రభాతవార్త



ఆరోగ్య సమస్యలను పరిష్కరించే లక్ష్యంతో సమగ్ర వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని సింగరేణి ప్రాజెక్టు అధికారి ఎన్వి రావు అన్నారు. ఏరియా ఆసుపత్రి వైద్యులు కాకతీయ లాంగ్వల్ ఓసి ప్రాజెక్ట్‌లోని ఉద్యోగులలో హైపర్‌టెన్షన్, దయాబెటిస్ మెల్లిటస్‌కి సంబంధించిన ప్రబలంగా ఉన్న ఆరోగ్య సమస్యలను పరిష్కరించే లక్ష్యంతో సమగ్ర వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఏరియా ఆసుపత్రికి చెందిన ప్రతిష్ఠాత్మక వైద్య బృందం సహకారంతో డాక్టర్ రవి నేతృత్వంలోని ఈకార్యక్రమంలో ప్రాజెక్ట్ అధికారి ఎన్వి రావు, ప్రాజెక్ట్ మేనేజర్ భానుప్రసాద్, మేనేజర్ ఆపరేషన్స్ రాంబాబు, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ సాయికృష్ణ పాల్గొన్నారు. శిబిరంలో రెండు రోజులపాటు నిర్వహించిన వైద్య శిబిరంలో కేటీకే ఓసీ త్రీ ప్రాజెక్ట్ మైన్ ఉద్యోగులు చురుకుగా పాల్గొన్నారు. ప్రబలంగా ఉన్న ఆరోగ్య పరిస్థితులను ముందుగా గుర్తించడం, నిర్వహణ అవగాహన కల్పించడంపై ప్రాథమిక దృష్టి కేంద్రీకరించబడిందన్నారు. ఏరియా సేఫ్టీ అధికారి జివిఎల్ ప్రసాద్, ప్రాజెక్ట్ అధికారి ఎన్వి రావులు మాట్లాడుతూ..భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉద్యోగుల్లో కొత్త హెచ్‌టిఎన్‌డిఎం కేసులను గుర్తించేందుకు వైద్య శిబిరాను చేపట్టిన ఏరియా ఆసుపత్రికి బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.

# మేడారం జాతరకు వేళాయె

మొదటి పేజీ తరువాయి

**-ఇప్పటికే ఆలస్యం అయ్యింది**

జాతరపై సమీక్షలు చేపట్టకపోవడంతో వెనుకబడినట్లుగా అయ్యింది. ఇప్పటికే ఆలస్యం అయ్యిందని ఆయా శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. జిల్లా కలెక్టర్ ఐటిడిఏ పీవో పలు శాఖల అధికారులను పురమాయించారు. ముందస్తు ఎన్నికల వలన చాలా కాలం ఆలస్యం అయ్యిందని ఆలోచనలో పడ్డారు. అయినప్పటికి మరికొన్ని శాఖల అధికారులే మేడారం రావడం చాలా శాఖ అధికారులు తప్పించుకోవడం జరిగింది. ఈ విషయం ప్రభుత్వం దృష్టికి వెళ్ళినట్లు అయితే ఖచ్చితమైన చర్యలు ఉంటాయి. ఇదిలా ఉండగా సీతక్క దృష్టికి వెళ్తే ఇక తీవ్రమైన చర్యలే తప్ప వేరే విధమైనవి ఉండవనే సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. జాతరపై నిర్లక్ష్యం చూపడం పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా పదవి బాధ్యతలు తీసుకున్న సీతక్క మండిపడతారని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అధికారుల్లో ఒక రకమైన అలజడి మొదలైంది. గత ప్రభుత్వం వలనే కాకుండా కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మంత్రి సీతక్క పనులపై శ్రద్ధ పెట్టి ఖచ్చితంగా ఉంటుందని అధికారుల్లో కదలికలు వచ్చాయి.

**-మంత్రి సీతక్క జాతరపై సమీక్షలో అధికారులు కదిలెను**

జాతరపై మంత్రి సీతక్క కనువిప్పు కలిగించుకుని హైదరాబాద్‌లో సమీక్షను నిర్వహించడం అందరిలోను గుబులు పుట్టించింది. ఇప్పటికే ఆలస్యం అయ్యిందని, వెంటనే ముఖ్య శాఖల అధికారులను పిలిపించి



సమీక్ష నిర్వహించడం సంచలనం అయ్యింది. అందుకే కలెక్టర్‌తో పాటు ఐటిడిఏ పీవోలు కదిలారు. అన్ని శాఖల అధికారులు ఆదేశాలు జారీ చేసి మేడారం సందర్శించడం కీలకంగా మారింది.

**-ముఖ్యంగా ఆ ఐదు పనులపై పరిశీలన**

జాతరకు వచ్చే భక్తుల రద్దీ పెరుగుతుండడంతో ముఖ్యమైనవిగా భావించే ఐదు శాఖలపై దృష్టి పెట్టారు. జాతర పరిసరాల్లో పర్యటించి చేపట్టబోయే పనులను దృష్టి పెట్టారు. జంపన్నవాగులోని కొత్తూరు వైపున ఐలట్టం వైపున స్నానఘట్టాల పనులను కూలిపోయినందున వాటి మరమ్మత్తులను చేపట్టి భక్తులకు సౌకర్యంగా ఉండే ఊరట్టం కాజ్వే నిర్మాణం కొత్తూరు కాజ్వే నిర్మాణాలను తొందరగా చేపట్టాలని మైనర్ ఇరిగేషన్ శాఖ అధికారులు పీవో దృష్టికి తెచ్చారు. అంతేకాకుండా భక్తులు స్నానాలు చేసేందుకు నల్లాలు ఏర్పాటు చేయాలని, బట్టలు మార్చుకునేందుకు తాత్కాలిక దొడ్లను ఏర్పాటు చేయాలన్నారు. జంపన్నవాగు నుండి గద్దెల వరకు పారిశుద్ధ్య పనులను ఎప్పటికప్పుడు చేయించాలని సూచించారు. పగటి సమయాల్లోనే కాకుండా రాత్రి సమయాల్లోను భక్తులు దేవతలను దర్శించుకుంటారని విద్యుత్ సౌకర్యం రాత్రి సమయాల్లో కూడా సరఫరా చేయాలన్నారు. త్రాగు నీరు సమస్యను శ్రద్ధ పెట్టి అందుబాటులోకి తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ ముఖ్య అధికారి శంకర్, ఈఈ హేమలత, ఏపీవో వసంతరావు, ఎండోమెంట్ ఈవో రాజేందర్, ఆర్ అండ్ బీ శాఖ అధికారులు, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ సతీష్‌కుమార్, పంచాయతీరాజ్ శాఖ అధికారులు రవీందర్, డీపీఆర్వో రఫీక్, తాడ్వాయి తహసిల్దార్ కోట రవీందర్ తదితరులు ఉన్నారు.



# న్యాయపరమైన డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలి

**చెన్నారావుపేట, డిసెంబర్ 12, ప్రభాతవార్త**

చెన్నారావుపేట మండల కేంద్ర తపాలా కార్యాలయంలో గ్రామాల్లో ప్రజలకు తపాలా శాఖ తరుపున పలు సేవలందిస్తున్న గ్రామీణ తపాలా ఉద్యోగులపై కేంద్ర ప్రభుత్వం విక్షణతకు ముగింపు పలికి గ్రామీణ తపాల ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను తక్షణం పరిష్కరించాలని భారత గ్రామీణ తపాలా సిబ్బంది యూనియన్ నాయకులు వడ్లకొండ రాజ్‌కుమార్, దొంతి శ్రీకాంత్, పురం శివకుమార్, చిందుల రంజిత్‌కుమార్, క్రాంతికిరణ్ డిమాండ్ చేశారు. చెన్నారావుపేట పోస్ట్ ఆఫీస్ ఎదుట సిబ్బంది సమ్మెపై గ్రామీణ తపాల సిబ్బంది సమ్మెపై డివిజన్ స్థాయిలో అధికారులకు సమ్మె నోటీసు ఇచ్చినట్లు విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెన్షన్ సహా సీనియారిటీ ప్రకారం ఇంక్రిమెంట్లు అన్ని ప్రయోజనాలను తక్షణం మంజూరు చేయాలని, రెగ్యూలర్ ఉద్యోగులు ఇచ్చినట్లు వెయిటేజ్ ఇంక్రిమెంట్లు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో తపాలా సిబ్బంది పాల్గొన్నారు.



## మోడల్ స్కూల్లో మాక్ అసెంబ్లీ



**చెన్నారావుపేట, డిసెంబర్ 12, ప్రభాతవార్త**

స్థానిక అమీనాబాద్ మోడల్ స్కూల్లో మాక్ అసెంబ్లీ నిర్వహించారు. విద్యార్థులే ప్రజాప్రతినిధులుగా మారి నమూనా సభ కార్యక్రమాలు జరిగే తీరును కళ్ళకు కట్టినట్లుగా ప్రదర్శించారు. రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులను ప్రశ్నల రూపంలో సందిస్తూ సభ కార్యక్రమాన్ని మేధోవంతంగా నిర్వహించారు. ప్రశ్నలు అడిగి తీరు, సమాధానాలు చెప్పిన పద్ధతి విశేషంగా ఆకట్టుకున్నాయి. నేటి విద్యార్థులకు సమకాలిన అంశాల పట్ల, రాజకీయ అవగాహన, ప్రభుత్వ నిర్ణయాలు సులభంగా ఈ కార్యక్రమం ద్వారా అర్థవంతంగా బోధించారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల నోడల్ ఉపాధ్యాయుల ఫోరమ్ నిర్వహించింది. రాజేందర్, హర్షిత,, రవిశంకర్, రాజు, కుమారస్వామి తదితర ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేసినట్లు ప్రిన్సిపాల్ ప్రసన్నలక్ష్మి తెలిపారు.

## కాకతీయ యూనివర్సిటీలో డాక్టర్ ఈదునూరికి ఘనసన్మానం



**నెక్కొండ, డిసెంబర్ 12, ప్రభాతవార్త**

కాకతీయ యూనివర్సిటీ ఎకనామిక్స్ విభాగము నుండి డాక్టరేట్ పొందిన డాక్టర్ ఈదునూరి వెంకటేశ్వర్లుకు ప్రపంచ వికలాంగుల వారోత్సవాలను పురస్కరించుకొని కాకతీయ యూనివర్సిటీ నిర్వహించిన కార్యక్రమంలో సెనేట్ హాల్‌లో యూనివర్సిటీ వైస్ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ తాటికొండ రమేష్ యూనివర్సిటీ రిజిస్టర్ ప్రొఫెసర్ శ్రీనివాసరావు యూనివర్సిటీ ప్రొన్సిపాల్ ప్రొఫస్త్రర్ బి.సురేష్‌లాల్. కేయూ వికలాంగుల సెల్ డైరెక్టర్ ఏ.రాజు, డా. లింగుదారి రాజేశ్వరరావు, వికలాంగుల సంఘం అధ్యక్షులు సాంబశివరావు, సంజీవ తదితరులు పాల్గొన్నారు.

## చట్టాలపై అవగహన కలిగి ఉండాలి

**జెడ్‌పిటిసి పాయం రమణ**



**వెంకటాపురం(నూగూరు), డిశంబర్12, ప్రభాతవార్త:**

మండలకేంద్రంలోని స్దానిక కేజీవిబి పాఠశాలలో చేయూత స్వచ్ఛంద సంస్ద, సఖి కేంద్రం వారి అద్వర్యంలో మహిళల, బాలికలు హక్కులు వారికి వర్తించే చట్టాలపై అవగహన కార్యక్రమం నిర్వహించారు ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జేడ్‌పిటీసి పాయం రమణ, సఖిలీగల్ అడ్వకేట్ ప్రణయ్‌ప్రసాద్ హాజరైయ్యారు ఈసందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్ది దశ నుండే బాలల హక్కులపై అవగహన కలిగి ఉండాలని న్యాయపరంగా కలిగిన చట్టాలను తెలుసుకోని ఇంకోకరికి వివరించే విధంగా అవగహన పెంచుకోవాలని దానిపై అవగహన పెంచేందుకే ఇక్కడికి రావడం జరిగింది అని మహిళలకి, బాలికలకి ఎటువంటి ఇబ్బంది జరిగిన సఖికేంద్రంని సంప్రదించాలని న్యాయపరమైన సహాయం కూడా అందించిడం జరుగుతుంది అన్నారు అనంతరం జేడ్‌పిటిసి రమణ చేతులమిదుగా సఖీపోస్టర్ విడుదల చేశారు ఈకార్యక్రమంలో ప్రత్యేక అధికారి సునీత, కల్పన, మౌనిక, చిడెం సాయిప్రకాష్ తదితరులు పాల్గోన్నారు.

## అభ్యసన సాధన అంశాలను పెంపొందించాలి

**గూడూరు, డిసెంబర్ 12, ప్రభాతవార్త**



తరగతుల వారీ అకడమిక్ సామర్థ్యాల ఆధారంగా అభ్యసన సాధన అంశాలు పెంపొందించే విధంగా ఉపాధ్యాయులు భోధన చేయాలని గూడూరు నోడల్ హెచ్ఎం చీర భిక్షపతి కోరారు. గూడూరులోని బాలుర ఉన్నత పాఠశాల ప్రాంగణంలో సాంఘీకశాస్త్ర పాఠ్యాంశాలపై మంగళవారం నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యార్థులు ప్రతినిత్యం తరగతులకు హాజరయ్యే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ఈ విద్యాసంవత్సరంలో పదవ తరగతి విద్యార్థులు నూరుశాతం ఉత్తీర్ణత సాధించడమే లక్ష్యంగా పెట్టుకొని విద్యార్థులను ఆ దిశగా తీర్చిదిద్దాలని కోరారు. పాఠ్యాంశాల బోధనలో టీచింగ్, లర్నింగ్ పద్ధతులు విధిగా పాటించాలన్నారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయుడు చంద్రమౌళి 'ఉన్నతి' ఆధారంగా మాదిరి పాఠాన్ని బోధించి ఉపాధ్యాయులకు అవగాహన కలిగించారు. ఈ సమావేశంలో సిఆర్‌పి మహబూబలి, గూడూరు, కొత్తగూడ, గంగారం మండలాలకు చెందిన ఉన్నతపాఠశాలల సాంఘీకశాస్త్రం భోధించే ఉపాధ్యాయులు హాజరయ్యారు.

## నేరాలు-దారుణాలు

## ఐఎన్‌టియుసిలో చేరిన టిబిజికెఎస్ సీనియర్ నేత బేబీ శ్రీను

**గోదావరిఖని, ప్రభాతవార్త.**



టిబిజికెఎస్ సీనియర్ నేత బేబి శ్రీను ఐఎన్‌టియుసిలో చేరారు. గోదావరిఖనిలోని జనక్ భవన్‌లో ఐఎన్ టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ సమక్షంలో ఆయన ఐఎన్‌టియుసిలో చేరారు. ఈ సందర్భంగా ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ యూనియన్ కండువా కప్పి యూనియన్‌లోకి బేబి శ్రీనును ఆహ్వానించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబు, రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్, ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ నాయకత్వంపై నమ్మకంతో తాను ఐఎన్‌టియుసిలో చేరినట్లు, గుర్తింపు ఎన్నికల్లో ఐఎన్‌టియుసి గెలుపుకోసం కృషి చేస్తానని బేబి శ్రీను అన్నారు. కార్యక్రమంలో నాయకులు ఎస్.నర్సింహ రెడ్డి, ధర్మపురి, కచ్చకాయల సదానందం, రాజేందర్ తదితరులున్నారు.

## ఎమ్మెల్యే విజ్జన్నను కలిసిన చిన్ననాటి మిత్రుల కుటుంబ సభ్యులు

**పెద్దపల్లి, ప్రభాతవార్త.**



పెద్దపల్లి నియోజక వర్గ ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావును మంగళవారం ఉదయం తన నివాసంలో స్థానిక చిన్ననాటి మిత్రురాలైన గుండా లక్ష్మి (రమక్క) తన కుటుంబ సభ్యులతో కలిసి శాలువా, పూలమాలతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గుండా లక్ష్మి మాట్లాడుతూ చిన్న నాటి మిత్రుడైన చింతకుంట విజయ రమణా రావు ఎమ్మెల్యేగా గెలుపొందడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. అదేవిధంగా రాబోయే రోజుల్లో మరెన్నో పదవులు అధిరోహించాలని, నియోజక వర్గ ప్రజలకు ఎన్నో సేవలు అందించాలని గుండా లక్ష్మి కోరారు. వీరితోపాటు గుండా అరుణ్ కుమార్ తదితరులున్నారు.

## ఎమ్మెల్యే విజయ రమణా రావును కలిసి శుభాకాంక్షలు తెలిపిన రెయిన్‌బో ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు

**పెద్దపల్లి, ప్రభాతవార్త.**

పెద్దపల్లి ఎమ్మెల్యేగా భారీ మెజారిటీతో గెలిచిన చింతకుంట విజయ రమణా రావును మంగళవారం పెద్దపల్లి విశ్రాంతి భవనంలో రెయిన్‌బో ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు నీలారపు రజిత కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రజిత మాట్లాడుతూ విజయ రమణా రావు అన్ని వర్గాలకు న్యాయం చేసే నాయకుడని, పెద్దపల్లి నియోజక వర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాడని రజిత ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. వీరితోపాటు సీనియర్ అడ్వకేట్ ఉప్పు రాజు పాల్గొన్నారు.



# జీడీఎస్ ఉద్యోగుల పట్ల కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం

**-సమ్మె బాటపట్టిన పోస్టల్ సిబ్బంది -వేతన కమిటీలో అమలు కానీ అంశాలను అమలు చేయాలి -ఏఐజీడీయస్‌యు సెక్రటరీ కుడుదుల కిష్టయ్య**




**కాటారం, డిసెంబర్ 12, ప్రభాతవార్త**

తమ డిమాండ్ల పరిష్కారం కోసం ఆల్ ఇండియా గ్రామీణ డాక్ సేవక్ యూనియన్, నేషనల్ యూనియన్ ఆఫ్ గ్రామీణ డాక్ సేవక్ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం నుండి నిరవధిక సమ్మె చేస్తున్నట్లు జీడీఎస్ ఉద్యోగులు తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా సమస్యలను కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో సమ్మె చేస్తున్నట్లు జీడీఎస్ ఉద్యోగులు తెలిపారు. తమ సమస్యలు అయినా సివిల్ సర్వేంట్ హోదా ఇవ్వాలని, 8గంటల పని ఇవ్వాలని, తదితర డిమాండ్లు చేశారు. అలాగే 12/24/36 అదనపు సర్వీస్ ఇంక్రిమెంట్లు, ఉద్యోగులకు 5లక్షల ఇన్సూరెన్స, 5లక్షల గ్రాట్యుటీ ఇవ్వాలని, కుటుంబ సభ్యులకు వైద్య సుదుపాయం కల్పించాలని వారు కోరారు. కమీషన్ పద్ధతిని రద్దు చేస్తూ అన్ని రకాల సేవింగ్స్ స్కీంలని పని భారంలోకి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఉద్యోగులు ఎదుర్కోంటున్న అన్ని రకాల వేధింపులు ఆపాలని వారు కోరారు. వేతన కమిటీలో జీడీఎస్‌లకు అమలు కానీ అంశాలను అమలు చేయాలని వారు కోరారు. ఈనిరవధిక సమ్మెలో ఏఐజీడీయస్‌యు సెక్రటరీ కుడుదుల కిష్టయ్య, పోస్టల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డిమాండ్లు పరిష్కరించే వరకు నిరవధిక సమ్మె



**కొత్తగూడ డిసెంబర్ 12 ప్రభాతవార్త**

తపాల ఉద్యోగుల నిరవివధిక సమ్మెను దేశవ్యాప్తంగా చేయాలని పిజేఏసి పిలుపుమేరకు మంగళవారం దేశ వ్యాప్తంగా ఉన్న గ్రామీణ తపాల ఉద్యోగులు చేపట్టిన నిరవధిక సమ్మెను జయప్రదం చేయాలని తాపాల ఉద్యోగ సంఘం కొత్తగూడ సబ్ పోస్ట్ ఆఫీస్ అధ్యక్షులు దుర్గం శిరీష్‌కుమార్, ఉపాధ్యక్షుడు కాట లక్ష్మినారాయణ, సెక్రటరీ లాదెల్ల రవికుమార్ ఆధ్వర్యంలో ప్ల కార్డులు పట్టుకొని సమ్మె చేశారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ తపాల ఉద్యోగుల సమస్యల పరిష్కారం న్యాయబద్ధమైన డిమాండ్ల సాధనకు ఆసనుకూలత లభించేవరకు నిరవధిక సమ్మె కొనసాగుతుందని అన్నారు. కొత్తగూడ తపాలా కార్యాలయంలో ఎస్‌పిఎం కు ఉద్యోగులంతా సమ్మె చేస్తున్నామని వినతి పత్రాన్ని అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్ష్మనారాయణ, రవి కుమార్, నర్సింహ రావు, శీరిష్ కుమార్, కన్నయ్య, రాములు, స్రవంతి, చంద్రయ్య, రామక్క, చంద్రశేఖర్, సునీల్, భవాని, స్వాతి, రహీమా, సాయి, చరణ్, సుదర్శన్, ప్రభాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఆటో కార్మికులను ఆదుకోవాలి



**కొత్తగూడ డిసెంబర్ 12 ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర నూతన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా మహిళలకు ఆర్టీసి బస్సుల్లో ప్రయాణం ఉచితమని పెట్టడంతో ఆటో డ్రైవర్ల జీవితాలు దయనీయంగా మారాయని, వెంటనే ఆటో డ్రైవర్ కార్మికులకు ఉపాధి కల్పించాలని కోరుతూ మండల కేంద్రంలో కొత్తగూడ, గంగారం మండలాల ఆటో డ్రైవర్లు మంగళవారం అంబెద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆటో యూనియన్ ఆధ్యక్షులు ఎండి అఫ్సర్ మాట్లాడుతూ తాము చదువుకోని ప్రభుత్వ ఉద్యోగాలు రాకనే కుటుంబ పోషణ కొరకు జీవనోపాధి కోసం ఆటోలను ఫైనాన్సోలో తీసుకొని జీవితాన్ని వెల్లబుచ్చుకుంటున్నామని ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఉచిత ప్రయాణం మంచిదే అయినప్పటికీ తమ జీవితాలను కూడా ఆలోచించి నెలసరి వేతనం చెల్లించాలి లేదా ఉపాధిని చూపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఎండీ అప్సర్, అజ్మీర రాజన్న,యం కిట్టు, కె సాంబయ్య,నవీన్, ఎ కుమారపస్వామి, తాల్లపల్లి రవి, గర్నెపల్లి కిరణ్, నరేష్ , భార్గవ్, ఇస్మాయిల్ తదితరలు పాల్గొన్నారు.

## మురళీనాయక్‌తోనే మానుకోట అభివృద్ది



**కేసముద్రం, డిసెంబర్ 12, ప్రభాతవార్త**

ఈ ఎన్నికల్లో మానుకోట ఎమ్మెల్యేగా ఘన విజయం సాధించిన మురళీనాయక్ నేతృత్వంలో నియోజకవర్గం అభివృద్దిపథంలో దూసుకుపోనుందని కాంగ్రెస్‌పార్టీ కేసముద్రం మండల నాయకులు స్పష్టం చేసారు. మండలం నుండి మంగళవారం మానుకోటకు తరలివెళ్లిన కాంగ్రెస్ నాయకులు అక్కడ మురళీనాయక్ క్యాంప్ కార్యాలయంలో ఆయనను కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. శాలువాలతో సత్కరించారు. అనంతరం వారు కేసముద్రంలో మాట్లాడుతూ ప్రజా నాయకులు పాలనలో ఉంటే మంచి పనులు జరుగుతాయని, తద్వారా ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలోని అన్ని వర్గాలకు సమన్యాయం జరగగలదని ఆశాభావం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు అల్లం నాగేశ్వర్‌రావు, నాయకులు సురేందర్, బండారు వెంకన్న, బండారు దయాకర్, దామరకొండ ప్రవీణ్‌కుమార్, గోపా డివిజన్ అధ్యక్షుడు సమ్మయ్యగౌడ్, జాక్ కన్వీనర్ సమ్మెట వెంకన్నలతో పాటు పలువురు పాల్గొన్నారు.




## పూర్వ విద్యార్థుల ఔదార్యం

**-సహచరుడి కుటుంబానికి రూ.25వేల ఆర్థిక సాయం**



**చిట్యాల, డిసెంబర్ 12, ప్రభాతవార్త**

మండలంలోని చల్లగరిగ గ్రామానికి చెందిన చర్లపల్లి రాజు గుండెపోటుతో మరణించాడు. రాజు దశదినకర్మ మంగళవారం నిర్వహింఆచరు. మృతుడు రాజు కుటుంబానికి అండగా నిలిచేందుకు తన సహచరులు 2001-2002బ్యాచ్‌కి చెందిన పూర్వ విద్యార్థులు ఉపక్రమించారు. ఈమేరకు రూ. 25వేల ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేసి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. కార్యక్రమంలో ఏరుకొండ రాజేందర్, నాగరాజు, శ్రీనివాస్ రెడ్డి, సదానందం, శ్రీనివాస్, రాజు, శ్రీధర్, శ్రీనివాస్, అశోక్, మహేష్, చిరంజీవి, సంతోష్, మృతుడి కుటుంబ సభ్యులు ఉన్నారు.

## అదుపు తప్పిన మారుతీ కార్

**-సంఘటన స్థలాన్ని పరిశీలించిన సిఐ**



**చిట్యాల, డిసెంబర్ 12, ప్రభాతవార్త**

మండలకేంద్రంలోని పోలీస్ స్టేషన్ సమీపంలో మారుతీ కార్ అదుపుతప్పి కందకంలోకి వెళ్లింది. విషయం తెలుసు కున్న సిఐ వేణు చందర్ సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. టిఎస్22 ఏ0390అనే టాటా కంపెనీకీ చెందిన మారుతీ కార్‌లో కాశీగడ్డ తండాకు చెందిన ఒకుటుంబ సభ్యులు దైవ దర్శనానికి వెళ్లి తిరిగి వస్తుండగా కారు ప్రమాదవశాత్తు అదుపుతప్పి కందకంలోకి దూసుకు వెళ్లినట్లు తెలిపారు. అయితే కారులో ప్రయాణిస్తున్న వారికి ఎలాంటి ప్రమాదం జరుగకపోవడంతో వారు ఊపిరి పీల్చుకున్నారు.

## విద్యుత్ షాక్‌తో ఆవు మృతి



**మొగుళ్ళపల్లి, డిసెంబర్ 12, ప్రభాతవార్త:**

విద్యుత్ షాక్‌తో ఆవు మృతి చెందిన సంఘటన మండలంలోని మొట్లపల్లి గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం..గ్రామానికి చెందిన తోకల లక్ష్మయ్య ఆవు మేతమేసుకుంటు వెళుతున్న క్రమంలో ప్రమాదవశాత్తు ట్రాన్స్‌ఫార్మర్ వైరు తగిలి అక్కడికక్కడే మృతి చెందింది. ఆవు విలువ సుమారు రూ. 50 వేల వరకు ఉంటుందని తెలిపారు. విద్యుత్ అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని బాధిత రైతు లక్ష్మయ్య వేడుకున్నాడు.

# రేవూరిని కలిసి అభినందనలు తెలిపిన సిపిఐ నాయకులు



ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:
పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డిని సిపిఐ నాయకులు కలిసి అభినందనలు తెలిపారు. హనుమకొండలోని రేవూరి ప్రకాష్‌రెడ్డి స్వగృహంలో మంగళవారం హనుమకొండ వరంగల్ జిల్లా పార్టీ కార్యదర్శులతో పాటు పలువురు నాయకులు కలిసి శాలువాతో సత్కరించి, బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో ప్రజాసమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ హనుమకొండ వరంగల్ జిల్లా కార్యదర్శులు కర్రె బిక్షపతి, మేకల రవి, జిల్లా సహాయ కార్యదర్శులు షేక్ బాష్‌మియా, తోట బిక్షపతి, నాయకులు డాక్టర్ పల్లేరు వీరస్వామి, గుండె భద్రి, కొట్టెపాక రవి, తోట చంద్రకళ, వీరగోని శంకరయ్య, సిలువేరు విజయ తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా

**-పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జి హనుమాండ్ల ఝాన్సీరెడ్డి**



రాయపర్తి, డిసెంబర్ 12, ప్రభాతవార్త
కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని చక్రుతండాకు చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త గుగులోతు యాకయ్య ఇటీవల కాలు విరిగి చికిత్స చేసుకొని ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటుండగా ఆయనను పరామర్శించి వైద్య ఖర్చుల నిమిత్తం 20వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హమ్యానాయక్, సీనియర్ నాయకులు నిరంజన్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, మాచర్ల ప్రభాకర్, రెంటాల గోవర్ధన్‌రెడ్డి, ఈదులకంటి రవీందర్ రెడ్డి, సిరికొండ కృష్ణారెడ్డి, ముద్రబోయిన వెంకటేశ్వర్లు, ఎనగందుల మురళి, బొమ్మనేని రవీందర్‌రెడ్డి, పెండ్లి మహేందర్‌రెడ్డి, ఉల్లెంగుల యాదగిరి, మాందాటి సుదర్శన్‌రెడిన, ఉల్లెంగుల నర్సయ్య, గబ్బెట బాబు, ఇల్లందుల భగవాన్, ఎల్లారెడ్డి, మండల నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కార్మిక వర్గాన్ని ఓటు అడిగే హక్కు టిబిజికెఎస్‌కు మాత్రమే ఉంది

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి కార్మిక వర్గాన్ని ఓటు అడిగే హక్కు టిబిజికెఎస్‌కు మాత్రమే ఉందని యూనియన్ ఆర్జీ 2 ఉపాధ్యక్షులు ఐలి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం షావెల్, డ్రిల్ సెక్షన్‌లో ఫిట్ సెక్రటరీ అటుకుల రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. టిబిజికెఎస్ సింగరేణి కార్మిక వర్గానికి ఎన్నో హక్కులను సాధించిందని, ఒక్క ఆందోళన కార్యక్రమం నిర్వహించకుండా 60కి పైగా హక్కులను తీసుకువచ్చిన ఘనత టిబిజికెఎస్‌కు మాత్రమే ఉందని అన్నారు. కారుణ్య నియామకాలు, ఎక్స్‌టర్నల్ నోటిఫికేషన్ ద్వారా 19వేల పైచిలుకు ఉద్యోగాలు సింగరేణిలో ఇప్పించామని, 190 నిండిన బదిలీ వర్కర్లను సంవత్సరంలోపే పర్మినెంట్ చేయించిన చరిత్ర టిబిజికెఎస్‌దని అన్నారు. కార్మిక వర్గానికి ఎన్నో హక్కులను సాధించిన టిబిజికెఎస్‌ను కార్మికులు మరోసారి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు రవీందర్ రెడ్డి,చ చంద్రమౌళి, దాసరి శ్రీనివాస్, రాజమౌళి, నర్సింహులు, కొప్పుల శ్రీనాథ్, ననువాల రాకేష్‌కుమార్, బొడ్డు రమేష్, ప్రవీణ్, ఉదయ్, కోట శ్రీనివాస్, మంత్రి రవీందర్, సదయ్య, ఆకుల కిషోర్, ఈర్ల రాజేశ్వర్, కందుల కుమారస్వామి, లింగారెడ్డి, తోట కొమురయ్య, మల్లికార్జున్, రామ్‌కుమార్, రాజేశం, శ్రీనివాస్, గెల్లు సదయ్య, రాములు తదితరులున్నారు.

# సింగరేణిలో ప్రైవేటీకరణను అడ్డుకుంటాం

**- ఐఎన్‌టియుసి నాయకులు**

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.
7వ సారి సింగరేణిలో జరుగుతున్న గుర్తింపుఎన్నికల్లో ఐఎన్‌టియుసిని గెలిపిస్తే సింగరేణిలో ప్రైవేటీకరణను అడ్డుకుంటామని యూనియన్ నాయకులు గుమ్మడి కుమారస్వామి, వంగ లక్ష్మీపతి గౌడ్ అన్నారు. సింగరేణి ఆర్జీ 2 ఏరియా యూనియన్ ఉపాధ్యక్షులు కొత్త సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో ఏరియా వర్క్‌షాప్‌లో మంగళవారం యూనియన్ గేట్ మీటింగ్ జరిగింది. ముందుగా టిబిజికెఎస్ నుంచి నుంచి ఐఎన్‌టియుసిలో చేరిన 80 మందికి వారు కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సింగరేణి మనుగడ సాగించాలంటే ఈ నెల 27న జరిగే గుర్తింపు ఎన్నికల్లో గడియారం గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. గుర్తింపు సంఘంగా ఐఎన్‌టియుసి గెలిస్తే సింగరేణి కార్మికులకు సొంత ఇంటి పథకం కింద 250 గజాల స్థలం, 20లక్షల వడ్డీ లేని రుణం ఇప్పిస్తామని, పెర్క్స్ మీద ఇన్‌కంట్యాక్స్ యాజమాన్యంచే కట్టిస్తామని, కారుణ్య నియామకాలు సులభతరం చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు అక్రమ్, అక్బర్ అలీ, ఐ.సంపత్ రెడ్డి కృష్ణ, సైదులు, దశరథం గౌడ్, కృష్ణా రావు, ప్రవీణ్ కుమార్, శ్యాం, అనిల్, అలీ తదితరులున్నారు.




## రాష్ట్ర స్థాయి హాకీ పోటీలకు పెరికేడు విద్యార్థుల ఎంపిక



రాయపర్తి, డిసెంబర్ 12, ప్రభాతవార్త
మండలంలోని పెరికేడు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు అండర్ 14, అండర్ 17 బాలబాలికలు సోమవారం హైదరాబాద్ పబ్లిక్ స్కూల్లో జరిగిన జిల్లా స్థాయి హాకీ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఈ నెల 16 నుండి 18 వరకు కామారెడ్డి జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి హాకీ పోటీలకు ఎంపికైనట్లు మంగళవారం మండల ప్రధానోపాధ్యాయులు ఉండ్రాతి సృజన్‌తేజా, పీఈటీ ఏంఎ అన్వర్ తెలిపారు. ఎంపికైన విద్యార్థులు బానోతు రాము, అబ్బోజు నితీష్, సుతారి జాహ్నవి, పట్ల కార్తిక్, పిట్టల కీర్తన, బండపల్లి అపర్ణ, అండర్ 17 బాలురలో కొంక హరీష్ 9వ తరగతి వీరందరూ స్కూల్స గేమ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా(ఎస్‌జీఎఫ్‌ఐ), టోర్నమెంట్‌లో పాల్గొంటారు.

## మినీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న మాజీ డీసీసీబీ చైర్మన్ జంగా




ప్రభాతవార్త- సుబేదారి:
హనుమకొండ కాజీపేటలో పారడైజ్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన మినీ క్రిస్మస్ వేడుకల్లో ముఖ్య అతిథిగా మాజీ డీసీసీబీ చైర్మన్ జంగా రాఘవరెడ్డి పాల్గొని క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవ మత పెద్దలను సత్కరించారు.

## తెలంగాణ ట్రాన్స్‌పోర్ట్ అండ్ బిసి వెల్ఫేర్ మంత్రి పొన్నం కలిసిన మాజీ డిసిసిబి చైర్మన్

ప్రభాతవార్త-సుబేదారి:



తెలంగాణ ట్రాన్స్‌పోర్ట్ అండ్ బిసి వెల్ఫేర్ మంత్రిగా ఎనికైనా పొన్నం ప్రభాకర్‌కి హార్థిక శుభాకాంక్షలు మాజీ డిసిసిబి చైర్మన్ శ్రీజంగా రాఘవరెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నమిండ్ల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### ధాన్యం కొనుగోలు కేంద్రాలు సరే..

# ధాన్యం తరలింపు ఎప్పుడు?

**కళ్ళాల్లోనే ధాన్యం**

**రైతుల్లో ఆంధోళన**

**పట్టించుకోని అధికారులు**

మంగపేట డిశంబర్12, ప్రభాతవార్త

రైతులు పండించిన ధాన్యం అమ్ముకోవాలంటే ప్రతీ సంవత్సరం రైతులు గోస పడాల్సిందే ప్రతీ సంవత్సరం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన అధికారులు ధాన్యాన్ని తరలించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఈమధ్యన కురిసిన భారీ అకాల వర్షాలకు కళ్ళాల్లోనే ధాన్యం తడిసి ముద్దయినాయి, వరి పొలాలు నేల కొరిగాయి ఇంకా కోతలు కోయాల్సి ఉంది వెంటనే అధికారులు తయారైన ధాన్యాన్ని తరలించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. ధాన్య ం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం సరే తరలింపు ఎప్పుడని రైతులు ప్రశ్నిస్తున్నారు.

మంగపేట మండలంలో ప్రభుత్వం ఆధ్వర్య ంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి నెల రోజులు దాటిందని నేటికీ ధాన్యం కొనుగోలు చేయడం లేదని ఎక్కడి ధాన్యం రాసులు అక్కడే ఉన్నాయని, కొనుగోలు కేంద్రాల్లో కనీసం వసతులు లేవని ధాన్యం తడవకుండా బరకాలను కూడా రైతులకు ఇవ్వడం లేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈసంవత్సరం వ్యవసాయంలో అనేక ఇబ్బందులు ఉన్నాయని ఒక ఎకరంలో వరిని పండిస్తే రూపాయలు 10వేలు కూడా లాభం రావడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మళ్ళీ వర్షాలకు ధాన్యం తడిసి, దిగుబడులు తగ్గి రైతులు అప్పుల పాలవుతున్నారుని ప్రతీ సంవత్సరం ఈసమయానికి మంగపేట మండలంలోని సగం ధాన్యాన్ని తరలించే వారని నేడు ధాన్య ం తరలింపు ఇంకా ప్రారంభించ లేదని ధాన్యం తరలించడంలో అధికారులు విఫలమయ్యారనే చెప్పాలి. అకాల వర్షాలకు ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు పండించిన ధాన్యాన్ని రాసులు పోశారు ధాన్యం కొనుగోలు ఇంచార్జులు



ఇంకా ధాన్యాన్ని తరలించడం లేదు ఎప్పుడు ధాన్యాన్ని కాంటా పెట్టి తరలిస్తారు అని అడిగితే మిల్లులు అలాట్‌మెంట్ కావడం లేదని, ప్రభుత్వం నుండి అనుమతులు రాలేదని తెలిపి రోజులు గడుపుతున్నారు. గత వారం రోజుల క్రితం కురిసిన అకాల వర్షానికి కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం తడిసి ముద్దయ్యాయి. ధాన్యం కొనుగోలు కేంద్రాలపై అధికారుల పర్యవేక్షణ కరువైందని కొనుగోలు కేంద్రాల వద్ద ఎటువంటి సౌకర్యాలు కల్పించాలో ఇంచార్జులకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం లేదని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కనీసం ధాన్యం రాశులపై కప్పు కోవడానికి పరదాలు కూడా ఇవ్వడం లేదని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

**ధాన్యం కొనడం లేదు.**

**రైతులు పంజాల శేఖర్, పాటిబండ్ల హన్మంతరావు.**

మంగపేట మండలంలో ఎక్కువగా రైతులు వరి వ్యవసాయం చేసుకుంటున్నారని వరి కోతలు మొదలై నెల రోజులు దాటిందని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్య ం కొనుగోలు కేంద్రాలకు ధాన్య ం తరలించిన రైతులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని కాంటాలు పెట్టి తరలించాల్సి ఉండగా పట్టించు కోవడం లేదని, వర్షాలు పడితే ధాన్యంపై కప్పడానికి పరదాలు కూడా ఏర్పాటు చేయలేదని మండలంలో ఎక్కడ కూడా పరదాలు ఇవ్వడం లేదని. వర్షాలకు ధాన్యం తడిస్తే వాటికి నానా రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఎటువంటి ఆంక్షలు లేకుండా తడిసిన, రంగు మారిన ధాన్యాన్ని ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకే ధాన్యాన్ని కొనుగోలు చేయాలని వారు డిమాండ్ చేశారు. మళ్ళీ వేసంగి పంటలు మొదలు అవుతున్నాయని ఈధాన్యం డబ్బులు రాకుండా ఏవిదంగా రెండో పంట వేయాలని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు స్పందించి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద వసతులు కల్పించి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్దకు వచ్చిన నాణ్యమైన ధాన్యాన్ని వెంటనే కాంటా వేసి తరలించాలని పంజాల శేఖర్, పాటిబండ్ల హన్మంతరావు డిమాండ్ చేశారు.

## ఎఐటియుసి న్యాయ పోరాటంతోనే సింగరేణిలో ఎన్నికలు

**- ఎఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య**

గోదావరిఖని, ప్రభాతవార్త.

సింగరేణిలో ఎఐటియుసి న్యాయ పోరాటం వల్లనే ప్రభుత్వం, యాజమాన్యం ఎన్నికలు నిర్వహిస్తుందని, ఎన్నికలను వాయిదాలు వేయించిన సంఘాలు ఓట్లేలా అడుగుతారని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్, కేంద్ర కార్యదర్శి కె.స్వామి, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషంలు ప్రశ్నించారు. మంగళవారం సింగరేణి ఆర్జీ 1 ఏరియాలోని జిడికె 11వ ఇంక్లయిన్‌లో ఫ్రిషిఫ్ట్ మొదలు ఉదయం 9గంటల వరకు మూడు షిఫ్ట్‌లలో జరిగిన గేట్ మీటింగ్‌లలో వారు పాల్గొని మాట్లాడారు. 2017 అక్టోబర్ 5న ఆరవసారి గుర్తింపు సంఘం ఎన్నికలు జరిగి ఆరు సంవత్సరాలు గడిచినా అటు ప్రభుత్వం, ఇటు యాజమాన్యం నిమ్మకు నీరెత్తినట్లు వాయిదాల మీదా వాయిదాలు వేస్తే ఎఐటియుసి 2022లో హైకోర్టుకు వెళ్లి న్యాయ పోరాటం చేసి విజయం సాధించడం వల్లనే నేడు ఏడవ సారి సింగరేణిలో ఎన్నికలు జరుగుతున్నాయని తెలిపారు.



ఎల్లవేళలా కార్మికులకు అండదండగా ఉండే జెండా ఎఐటియుసి అని, ఈ నెల 27న జరిగే ఎన్నికల్లో నక్షత్రం గుర్తుకు ఓటు వేసి ఎఐటియుసిని గెలిపించాలని ఆయన కార్మిక వర్గంను కోరారు. ఎఐటియుసి ఫిట్ కార్యదర్శి ఎం.సంపత్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో నాయకులు రంగు శ్రీనివాస్, గౌతం గోవర్ధన్, బోగ సతీస్‌బాబు, దొంత సాయన్న, ఎం.చక్రపాణి, సిద్ధమల్ల రాజు, కన్నం లక్ష్మినారాయణ, చెప్యాల భాస్కర్, గొడిశెల నరేష్, ఆరెల్లి రాజేశ్వర్ రావు, ఎం.ఎ.గౌస్, శనిగల శ్రీనివాస్, కీర్తి కుమార్, శశాంక్, కిరణ్, ఎవిఎస్.ప్రకాష్, రంజిత్, శ్రీను, రమేష్, సూర్య, ఆర్.రాజేశ్వర రావు, బుర్ర భాస్కర్, పడాల కనకరాజు, ఎర్రగొల్ల చేరాలు. బూడిద మల్లేష్ తదితరులున్నారు. అనంతరం జిడికె 11వ ఇంక్లయిన్‌కు చెందిన మైనింగ్ స్టాఫ్, టెక్నికల్ స్టాఫ్, బదిలీ వర్కర్లు,

ఏటూరునాగారం వార్త



ఏటూరునాగారం రూరల్, వెంకటాపురం

## సీతక్క గెలుపుతో మొక్కులు చెల్లించుకున్న కాంగ్రెస్ నాయకులు



**ఏటూర్‌నాగారం, డిసెంబర్ 12, ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ములుగు ఎమ్మెల్యేగా సీతక్క భారీ మెజార్టీతో గెలిచి మంత్రి పధవి దక్కడంతో మండల కేంద్రంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు ఎర్రబెల్లి మనోజ్ కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉప్పలమ్మగుడి వద్ద మొక్కులు చెల్లించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీతక్క మునుముందు మరెన్నో ఉన్నత పధవులు పొందాలని, ఏజెన్సీ ఆదివాసీ నియోజకవర్గమైన ములుగుజిల్లాపై దృష్టి సారించి అభివృద్ధి పదంలో నడిపిస్తుందని ఆకాక్షించారు. సీతక్కను భారీ మెజార్టీతో గెలిపించిన ప్రజలకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు గడ్ల దేవేందర్, పెండ్యాల ప్రభాకర్, చిటమట రఘు, వావిలాల చిన్న యల్లయ్య, గంపల శివ కుమార్, పాలబోయిన గోపాల్, సులేమాన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బొగ్గుల వాగులో రవిగౌడ్ జలదీక్ష



**ములుగు, డిసెంబర్ 12, ప్రభాతవార్త :**

ములుగు మండంలోని సర్వాపూర్ బొగ్గుల వాగులో రైతు సంఘం నాయకులు గుండెబోయిన రవి గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం జలదీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసిఆర్ ప్రభుత్వంలో రైతు బందు పథకంలో వందల ఎకరాలకు లక్షల రూపాయలు ఇచ్చి ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేశారని ఆరోపించారు. ఈ పథకాన్ని ఐదు ఎకరాల వరకే పరిమితం చేయాలని, సాగులో ఉన్న ప్రతి ఎకరాకు పట్టాలు అందించి రైతు బందు పథకం అమలు చేయాలని అన్నారు. రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేయాలని, భూమి లేని నిరుపేదలకు కూలీ బందు పథకంలో రూ. 12 వేలు అందించాలని ఆయన తెలిపారు. ఇటీవల కురిసిన వర్షాలకు కొట్టుకుపోయిన పంటలకు నష్టపరిహారం చెల్లించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ జలదీక్ష కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు బిక్కినేని కొండల్ రావు, తిరుపతి, శ్రీనివాస్, గుండమీది వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి సీతక్కతోనే ములుగు ప్రాంత అభివృద్ధి

**కాంగ్రెస్ ప్రభుత్వంలో తెలంగాణ రాష్ట్రాభివృద్ధి**
**కరోనా సమయంలో మధర్ థెరిస్సాగా ఆదివాసీ గిరిజనులు, నిరుపేద ప్రజలను ఆదుకున్న డా.సీతక్క**
**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో ములుగు ప్రాంతంలో నెలకొన్న సమస్యలు పరిష్కారం**
**ములుగు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బైరెడ్డి భగవాన్**

**ములుగు, డిసెంబర్ 12, ప్రభాతవార్త :** పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిగా ములుగు ఎమ్మెల్యే సీతక్క తోనే ములుగు ప్రాతం అభివృద్ధి చెందుతుందని ములుగు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బైరెడ్డి భగవాన్ రెడ్డి అన్నారు. ములుగు జిలా ్ల వెంకటాపూర్ మండలం రామంజపూర్ గ్రామంలో ప్రభాతవార్త విలేకరితో ఆయన మాటా ్లడుతూ అన్ని రకాలుగా వెనుకబడిన ములుగు ప్రాంతాన్ని మంత్రి సీతక్క అభివృద్ధి పథంలో నడిపిస్తుందని అన్నారు. రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొంది ప్రతిపక్షా హోదాలో ఉండి పేద ప్రజల కోసం ఎన్నో ఇబ్బందులకు ఒనర్చి వారి అభివృద్ధికి పాటుపడిందని ఆయన తెలిపారు. ములుగు ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిచిన సీతక్క ములుగు ప్రజలకు మరింత సేవ చేసి వారి రుణం తీర్చుకుంటుందని ఆయన పేర్కొన్నారు. పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడం ములుగు ప్రజల అదృష్టమని ఆయన తెలిపారు. పదేళ్ల కేసిఆర్ తెలంగాణ రాష్ట్రంలో నియంత పాలన కొనసాగించాడని, ఆయన పాలనపట ్ల విసిగి వేసారిన తెలంగాణ రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పాలన కోరుకొని రేవంత్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేశారని భగవాన్ రెడ్డి అన్నారు. సీతక్క నిరుపేద ప్రజల బాధలు తెలిసిన దానిగా, కరోనా సమయంలో నెత్తి సరుకుల మూటలు పెట్టుకొని కొండలు ఎక్కుతూ, దిగుతూ వాగులు వంకలు దాటి పేదలకు అండగా ఉంటూ నిత్యావసర వస్తువులు అందించి అండగా ఉండి ఆదుకుందని ఆయన తెలిపారు. ములుగు ఎమ్మెల్యేగా రెండు సార్లు గెలుపొందిన ఆమె నిస్వార్థంగా ప్రజలకు సేవ చేసిందని పేర్కొన్నారు. తెలంగాణ లో పదేళ్ల కేసిఆర్ పాలనలో జరిగిన అభివృద్ధి శూన్యమని, ములుగులో సైతం ఎక్కడి సమస్యలు అక్కడనే ఉన్నాయని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా సీతక్క పోరాటం చేసిందని, ఎన్నోసార్లు రోడ్డెక్కి ధర్నాలు, రాస్తా రోకోలు చేసినప్పటికీ ప్రజల సమస్యలపై కేసిఆర్ ప్రభుత్వం పట్టించులోలేదని ఆయన తెలిపారు. ములుగు నియోజకవర్గంలో అధిక మొత్తంలో ఆదివాసీ గిరిజనలు, నిరుపేద ప్రజలు, దళితులు, బీసీలు, మైనార్టీలు ఉన్నారని వారిని అభివృద్ధి కోసం, సీతక్క పెద్దక్కగా ఉంటూ నిత్యం పరితపించేదని బ్లాక్ కాంగ్రెస్ అధ ్యక్షులు భగవాన్ రెడ్డి అన్నారు. రానున్న రోజుల్లో రాష్ట్రంతో పాటు, ములుగు జిల్లా ప్రజల కు మంచి రోజులు వచ్చాయని, ములుగు సమస్యల పరిష్కారానికి మంత్రి సీతక్క అహర్నిశలు కృషి చేస్తుందని, సీతక్క తోనే ములుగు నియోజకవర్గ ప్రజల సమస్య తొలుగుతాయని ఆయన తెలిపారు.



# ఆపదలో అందరిని ఆదుకున్న సీతక్క

**మంత్రి పదవి రావడం మనందరి అదృష్టం**
**కాంగ్రెస్ పార్టీతోనే తెలంగాణ రాష్ట్రాభివృద్ధి**
**యునెస్కో గుర్తింపు వచ్చిన అభివృద్ధికి నోచుకోని రామప్ప దేవాలయం, పాలంపేట గ్రామం పరిసరాలు**

**వెంకటాపూర్, డిసెంబర్ 12, ప్రభాతవార్త :** ఆపదలో అందరిని ఆదుకున్న మానవతా మూర్తి మంత్రి సీతక్క అని పాలంపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తడండ్ల గోపాల్ అన్నారు. మండలంలోని పాలంపేట గ్రామంలో ఆయన ప్రభాతవార్త విలేకరితో మాట్లాడుతూ మొదటి నుండి కాంగ్రెస్ పార్టీలో ఎన్నో కష్ట నష్టాలకు ఓర్చి గత 35 ఏళ్లుగా పార్టీని పట్టుకొని ఉన్నామని అన్నారు. తన జీవితంలో కాంగ్రెస్ పార్టీ పట్ల ఉన్న అభిమానంతో నాటి నుండి నేటి వరకు పార్టీ మారలేదని ఆయన పేర్కొన్నారు. పేదల అభ్యున్నతికి పాటుపడి, ప్రజల కష్టమే తన కష్టంగా భావించే సీతక్క ములుగు ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలుపొందిందని తెలిపారు. ప్రతి పక్షంలో ఉన్నప్పటికీ సీతక్క కరోనా సమయంలో అడవుల్లో గుట్టలు ఎక్కుతూ దిగుతూ నిరుపేద ప్రజలకు నిత్యావసర వస్తువులు, దస్తువులు అందించి తన ఔదార్యాన్ని చాటుకుందని ఆయన పేర్కొన్నారు. ఊహించని రీతిలో రాష్ట్రంలో అధిక మొత్తంలో కాంగ్రెస్ పార్టీకి 65 స్థానాలు రావడం, రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టడం తెలంగాణ రాష్ట్ర ప్రజల అదృష్టమని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి సీతక్క టీపీసీసీ ప్రసిడెంట్ రేవంత్ రెడ్డితో కలిసి తెలంగాణ రాష్ట్రంలో పర్యటించడం జరిగిందని ఆయన వివరించారు. ములుగు ప్రాంతంలో ఏజెన్సీ గిరిజన ప్రజలతో పాటు అన్ని వర్గాల ప్రజల అభిమానం చూరగొన్న డా. దనసరి అనసూయ సీతక్క భారీ మెజార్టీతో గెలుపొంది, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి , స్త్రీ శిశు సం క్షేమ శాఖా మంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టడం మనందరం పూర్వ జన్మలో చేసుకున్న పుణ్యఫలమని ఆయన తెలిపారు. మంత్రిగా ములుగు ప్రాంతంలో నెలకొన ్న సమస్యలను ఆమె పరిష్కరించి న్యాయం చేస్తుందని తడండ్ల గోపాల్ పేర్కొన్నారు. రామప్ప దేవాలయానికి యునెస్కో గుర్తింపు వచ్చినప్పటికీ అభివృద్ధిలో ఏ మాత్రం ముందుకు పోలేదని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం లో మంత్రి సీతక్క పట్టుదలతో ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి రామప్ప దేవాలయం అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తుందని ఆయన ఆకాంక్షించారు. గ్రామానికి చెందిన ప్రజలు, చిరువ్యాపారులు ఏ మాత్రం నిరాశ చెందకుండా ఉండాలని, మనకు మళ్లీ మంచి రోజులు వచ్చాయని గోపాల్ పేర్కొన్నారు.



## ములుగు వార్త

### తొలిమెట్టు, ఉన్నతి కార్యక్రమం అమలు చేయాలి

**క్వాలిటీ కో ఆర్డినేటర్ బద్ధం సుదర్శన్ రెడ్డి**



**ములుగు, డిసెంబర్ 12, ప్రభాతవార్త :** పాఠశాలల్లో తొలి మెట్టు, ఉన్నతి, లక్ష్య కార్యక్రమాలను ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పక్కాగా అమలు చేయాలని ములు గు జిల్లా క్వాలిటీ కో ఆర్డినేటర్ బద్ధం సుదర్శన్ రెడ్డి అన్నారు. ములుగు మండలంలోని దేవగిరిపట్నం ఉన్నత పాఠశాల, పత్తిపల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలను మంగళవారం ఆకస్మికంగా సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయా పాఠశాలలో ఉన్నతి, తొలిమెట్టు అమలు తీరును పరిశీలించడం జరిగింది. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు తొలిమెట్టు రికార్డుల నిర్వహణ, డైరీలు, లెసన్ ప్లాన్‌లు పరిశీలించి సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నతి, తొలిమెట్టు ఫలాలు క్షేత్రస్థాయిలో విద్యార్థులకు చేరేలా కృషిచేయాలని ఉపాధ్యాయులను కోరారు. ప్రతిరోజు ప్రధానోపాధ్యాయులు ఒక ఉపాధ్యాయుడి తరగతి గదిని పరిశీలించాలని, స్కూల్ ఎడ్యుకేషన్ యాప్‌లో నమోదు చేయాలని అన్నారు. పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులను నిర్వహించి డిసెంబర్ లోగా సిలబస్ పూర్తి చేయాలని సుదర్శన్ రెడ్డి కోరారు.

### 14న అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం

**దివ్యాంగులకు ములుగులో క్రీడా పోటీలు**
**ములుగు జిల్లా సంక్షేమ అధికారి ఇ.పి. ప్రేమలత**

**ములుగు, డిసెంబర్ 12, ప్రభాతవార్త :** డిసెంబర్ 14న అంతర్జాతీయ వికలాంగులు, వయోవృద్ధుల దినోత్సవం పురస్కరించుకొని ములుగు జిల్లా కేంద్రంలో ఉదయం 8 గంటలకు ములుగు ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం లో దివ్యాంగులకు ఆటల పోటీలు నిర్వహించనున్నట్లు ములుగు జిల్లా సంక్షేమ అధికారి ఇ.పి. ప్రేమలత తెలిపారు. దివ్యాంగులకు నిర్వహించు ఆటల పోటీలు పరుగు పందెం, షాట్ పుట్, చెస్, క్యారమ్స్, జావెలిన్ త్రో, వీల్ చైర్, ట్రయి సైకిల్ పందెం లో పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ప్రారంభిస్తారని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలు, సమస్త దివ్యాంగులు పాల్గొని విజయవంతం చేయాలని ఆమె కోరారు.

# ములుగు జిల్లా విద్యాశాఖలో భాషా మహోత్సవం

**భారతీయ భాషలను ప్రతి ఒక్కరు నేర్చుకోవాలి**
**ములుగు జిల్లా విద్యాశాఖాధికారి జి. పాణిని**



**ములుగు, డిసెంబర్ 12, ప్రభాతవార్త :** భారతీయ భాషా మహోత్సవాన్ని ములుగు జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా విద్యాశాఖ అధికారి జి. పాణిని మాట్లాడుతూ వివిధ ప్రాంతాలలోని ప్రజల మధ్య భాషా సమరస్యం సృష్టించడానికి, భారతీయ భాషాలను నేర్చుకోవడానికి అనుకూలమైన వాతావరణం అభివృద్ధి చేయడానికి భారతదేశంలోని అన్ని విద్యా సంస్థలు ప్రతి సంవత్సరం డిసెంబర్ 11న భారతీయ భాషా దివాస్‌ను నిర్వహిస్తున్నాయని ఆయన తెలిపారు. సుబ్రహ్మణ్యం భారతీ జయంతిని పురస్కరించుకొని భారతీయ భాషా దివాస్‌గా పాటించడం సుబ్రహ్మణ్య భారతికి మన మిచ్చే ఘన నివాళి అని ఆయన అన్నారు. ములుగు జిల్లా క్వాలిటీ కో ఆర్డినేటర్ బద్ధం సుదర్శన్ రెడ్డి మాటా ్లడుతూ స్వాతం త్రో ్యద్యమం సమయంలో దేశభక్తిని రగిలి ంచేలా పాటలు రాసిన ఆధునిక తమిళ కవిత్వానికి ఆద్యుడైన కవి సుబ్రహ్మణ్యం భారతి జయంతి సందర్భంగా కేంద్ర భాషా కమిటీ సూచన మేరకు డిసెంబర్ 11న భారతీయ భాషా దివాస్ లేదా భారతీయ భాషా ఉత్సవ్‌ను జరుపుకుంటామని ఆయన తెలిపారు. బహు భాషావాదాన్ని బలోపేతం చేయడానికి మరిన్ని భాషలు నేర్చుకునేలా ప్రజలను ప్రోత్సహించ డానికి, ప్రజలు భిన్నత్వంలో ఏకత్వాన్ని అనుభవించేలా చేయడానికి జాతీయ భాషా దివాస్‌ను పాటించి, భారతీ భాషా ఉత్సవాలను జరుపుకుంటామని ఆయన తెలిపారు. అచంచల దేశభక్తుడు, అలుపెరుగని పోరాట యోధుడు, మహాకవి, విశిష్ట పాత్రికేయుడు, భాషా, ప్రాంత, వర్గ, వర్ణ, బేధాలకు అతీతుడైన సమదర్శి, ఆధ్యాత్మిక చింతన, మానవతా వాదం కలగలసిన మహా మనిషి సుబ్రహ్మణ్య భారతి వ్యక్తిత్వాన్ని బలంగా ప్రభావితం చేసిందన్నారు. సుబ్రహ్మణ్య భారతి 1882 డిసెంబర్ 11 న తమిళనాడులోని ఎట్టయాపురం గ్రామంలోని చిన్నస్వామి అయ్యర్, లక్ష్మి అమ్మాళ్లకు జన్మించారు. పాత్రికేయ వృత్తిలో ఉండగానే రాజకీయ సంబంధాలు ఏర్పరుచుకున్నారని, అనేక మంది దేశభక్తులు, ఆధ్యాత్మిక వేత్తలతో పరిచయాలు పెంపొందిచుకున్నారని తెలిపారు. మరణించే నాటికి సుబ్రహ్మణ్య భారతి వయసు 39 సంవత్సరాలు అందులో పదేళ్లు అజ్ఞాతంలోనే గడిచాయని, చాలా మంది కవులు మరణించిన తరువాత జీవించడం ఆరంభించారని, అందులో భారతి ఒకరన్నారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష కో ఆర్డినేటర్లు బద్ధం సుదర్శన్ రెడ్డి, అర్షం రాజు, సాంబయ్య, జిల్లా సైన్స్ అధికారి జయదేవ్, డిసిఈబి సహాయ కార్యదర్శి విక్రం రాజ్, సమగ్ర శిక్ష సిబ్బంది మనోహర్ రావు, ఫిరోజ్, భరత్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# పోడు పట్టాలిప్పిస్తా.!

**- మెరుగైన రవాణాకు కృషి**
**- అండగా నిలిచిన వారందరికి వెన్నుదన్నుగా ఉంటా**
**- ఏ సమస్య వచ్చినా నేరుగా నా దృష్టికి తీసుకరండి**
**- కృతజ్ఞతా సభలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు**



*భూపాలపల్లి రూరల్, డిసెంబరు 12 ప్రభాతవార్త:*

అటవీ గ్రామాల్లో కొన్నేళ్లుగా పోడు భూములపై ఆధారపడి సాగు చేసుకుంటున్న ప్రతీ ఒక్కరికి త్వరలోనే పట్టాలిప్పిస్తానని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు స్పష్టం చేశారు. మంగళవారం భూపాలపల్లి మండలం లోని అటవీ గ్రామాల్లో కృతజ్ఞత సభ నిర్వ హించారు. వివిధ గ్రామాల ప్రజలు, నాయ కులను కలిస్తూ ధన్యావాదాలు తెలిపారు. ఎమ్మెల్యే రాకతో ప్రజలు బ్రహ్మరథం పట్టారు. మహిళలు పెద్ద ఎత్తున మంగళహారతులతో ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే సత్యనారా యణరావు మాట్లాడారు. నియోజక వర్గంలోని అటవీ గ్రామాలన్నింటికి మెరుగైన రవాణా వ్యవస్థకు కృషి చేస్తానన్నారు. ప్రతీ బుధవారం క్యాంపు కార్యాలయంలో ప్రజా దర్బార్ ఉంటుందని, ఎవరికేం సమస్య వచ్చినా నేరుగా తన దృష్టికి తీసుకరావాలని సూచించారు. అసెంబ్లీ ఎన్నికల్లో అండగా నిలిచిన ప్రతీ ఒక్కరికి వెన్నుదన్నుగా ఉంటూ సేవ చేస్తానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో భాగంగా ఇచ్చిన ప్రతీ గ్యారంటీని పక్కాగా నియోజక వర్గంలో అమలయ్యేలా చూస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు అయిత ప్రకాష్‌రెడ్డి, నాయకులు దొమ్మాటి సాంబ య్య, చల్లూరి మధు, బుర్ర కొమురయ్య, దాట్ల శ్రీనివాస్, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఎంపి అక్రమ ఆస్తులకు నిరసనగా బిజెపి నిరసన

**-అక్రమాస్తులను జప్తు చేసిన ఎంపీపై కఠిన చర్యలు చేపట్టాలి**
**-డాక్టర్ పగడాల కాళీప్రసాద్‌రావు**

*పరకాల, డిసెంబర్ 12, ప్రభాతవార్త*

భార తీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్రమంత్రి గంగాపురం కిషన్‌రెడ్డి ఆదేశాల మేరకు జార్ఖండ్ రాష్ట్ర కాంగ్రెస్ రాజ్యసభ సభ్యుడు ధీరజ్‌సాహూ అక్రమ ఆస్తులకు నిరసనగా మంగళవారం పరకాల పట్టణ బస్టాండు సెంటర్‌లో బిజెపి పట్టణ అధ్యక్షుడు మార్త బిక్షపతి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి పరకాల నియోజకవర్గ కంటెస్టెంట్ ఎమ్మెల్యే అభ్యర్థులు డాక్టర్ పగడాల కాళీప్రసాద్ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కాచం గురు ప్రసాద్, భద్రాద్రి కొత్తగూడెం ప్రభారి దేవునూరి మేఘనాథ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కాచం గురుప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ కాళీప్రసాద్ మాట్లాడుతూ కాంగ్రెస్ రాజ్యసభ ఎంపీ ధీర్ సాహూ ఇంటిపైన దర్యాప్తు సంస్థలు, ఇన్‌కమ్‌టాక్స్ దాడుల కారణంగా అక్రమంగా సంపాదించిన సుమారు 350 కోట్ల రూపాయల నగదు నిల్వలు బయటపడ్డాయని ఇంకా అతనిపై దర్యాప్తు జరుగుతుందని ఒక ఎంపి ఇన్ని కోట్లు సంపాదించడం వెనుక కాంగ్రెస్ జాతీయ నాయకులు రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీ మాట్లాడకపోవడం విడ్డూరంగా ఉందని దీనిపై వారికి పొత్త ఉందనే సందేహం దేశంలో ప్రతి పౌరుడికి ఉందని ఎద్దేవా చేశారు. ఇలాంటి అక్రమ ఆస్తులను కూడగట్టి దేశాన్ని కొల్లగొడుతున్న నాయకులపై చర్యలు తీసుకొని ఆస్తులను జప్తు చేసుకోవాలని డిమాండ్ చేశారు.



ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శులు గాజుల నిరంజన్, క్కుల విజయ్‌కుమార్, కౌన్సిలర్ కొలనుపాక భద్రయ్య, ఉపాధ్యక్షులు నాగలి రంజిత్, పాలకుర్తి తిరుపతి, మారేడు గొండ భాస్కరచారి, దంచనాల సత్య నారాయణ, పున్నమి అశోక్, కిసానక్ష మోర్చా అధ్యక్షులు ఆకుల రాంబాబు, ఎస్సీ మోర్చా అధ్యక్షులు చిలుక ప్రశాంత్ ఓబీసీ పట్టణ అధ్యక్షులు గోనెల నరసింహ, బూత్ అద్యక్షులు బీరం రాజిరెడ్డి, చిరు పెల్లి సునీల్, పిట్ట కిషోర్, ఆకుల శ్రీదర్, దామ సతీష్, పైండ్ల రంజిత్, తడక విక్రమ్‌గౌడ్, సాదా మధూకర్, ముత్యాల దేవేందర్, గాజుల రంజిత్‌యాదవ్, ఎస్టీ మోర్చా అధ్యక్షులు పాలకుర్తి ప్రతాప్, మిడిదొడ్డి నరేష్, నాయకులు, కంచం నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# కూడా కార్పొరేషన్ అధికారుల అండదండలతోనే భూకబ్జాదారులు రెచ్చిపోతున్నారా..?

**మొదటి పేజి తరువాయి**

విమర్శలు వెల్లువెతుతున్నాయి. కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ గుట్ట భూములను కాజేస్తున్నప్పటికి అటుకన్నెత్తి సైతం చూడని కూడా కార్పొరేషన్ అధికారుల పట్ల నగర వాసులు మండిపడు తున్నారు. కాగా ఓరుగల్లు ట్రైసిటిలో కబ్జాలు లేని నగరంగా తీర్చిదిద్దుతామని తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా కొలువు దీరిని కాంగ్రెస్ ప్రభుత్వంలోని ఎమ్మెల్యేలు ఓవైపు హెచ్చరిస్తున్నప్పటికి నగరంలో కబ్జాలు మాత్రం నిరంతర ప్రక్రియగా కొనసాగుతున్నాయి. కోట్ల రూపాయల మేయిన్‌రోడ్డుకు ఆనుకొని ఉన్న హన్మకొండ రెవిన్యూ పరిధిలో సర్వే నెంబర్ 963లో కొంత పట్టా భూమి ఉండగా అదే అదునుగా చూసిన కబ్జాదారులు సర్వే నెంబర్ 964లో ఉన్న ప్రభుత్వ గుట్ట స్థలాల్లో చొరబడి రాత్రికి రాత్రే భారీ బండలను తొలచి





చదును చేసి కమర్షియల్ షెడ్లు నిర్మించారు. కాగా ఇట్టి అక్రమ నిర్మాణాలపై వార్త జాతీయ దినపత్రిక వరుస కథనాలను ప్రచురించిన విషయం విధీతమే కాగా వార్త కథనాలపై స్పందించిన హన్మకొండ ఆర్డీవో కబ్జా భూములను పరిశీలించాలని హన్మకొండ ఎంఆర్వోకు ఆదేశాలు జారీ చేశారు. కాగా హన్మకొండ ఎంఆర్వోను ప్రభాతవార్త వివరణ కోరగా అట్టి స్థలాలను పరిశీలించి, సర్వే చేయించి అక్రమ నిర్మాణాలను తొలగించి కబ్జాదారులపై చర్యలు తీసుకుంటామని హన్మకొండ ఎంఆర్వో విజయ్‌కుమార్ ప్రభాతవార్తకు తెలిపారు. కాగా ఈ విలువైన స్థలాలను గతంలోనే కూడాకు అప్పగించినట్లు ఎంఆర్వో తెలిపారు.

**నేడు భూ అక్రమదారులపై కొరడ జులిపించనున్న అధికారులు.....**

భూఅక్రమణ వరుస కథనాలపై నేడు అధికారులు కబ్జా స్థలాలను సందర్శించి భూకబ్జాదారులపై కొరడ జులిపించనున్నారు.

**కబ్జాదారుల్లారా కబర్దార్....**

**- మాస్ వాయిస్ ఇచ్చిన ఎమ్మెల్యే నాయిని..**

కాగా మంగళవారం పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి ట్రైసిటిలో భూకబ్జాలకు పాల్పడిన కబ్జాదారులు స్థలాలను వదిలేసి వెళ్లిపోవాలని మాస్ వార్నింగ్ ఇచ్చారు. కబ్జాదారులకు ఒక నెల రోజులు సమయం ఇస్తున్నామని కబ్జాచేసిన భూములను వదిలి పెట్టాలని లేనిచో భూ అక్రమ దారులపై చట్టపరమైన చర్యలు తీసుకొని కేసులు పెడుతామని ఎంత పెద్దవారినైనా ఉపేక్షించేది లేదని పోలీస్ అధి కారులు సైతం కబ్జా దారులపై ఉక్కు పాదం మోపా లని ఎమ్మెల్యే నాయిని రాజేంద ర్‌రెడ్డి ఆదేశించారు.



# మన ఆర్టీసీ - మన ప్రభుత్వం

*ప్రభాతవార్త-బాలసముద్రం:*

సుమారు నాలుగు సంవత్సరాల తర్వాత ఆర్టీసీ కార్మికుల ముఖంలో కాస్తంతైనా నవ్వు కనిపిస్తుంది. ఈ నెల 3 నుండి ఆర్టీసీ కార్మికుల ఏ ఇద్దరు కల్సినా తమకు రావల్సిన రెండు వేతన సవరణలు, ఆర్టీసీ విలీనం, కార్మిక సంఘాల పునద్దరణ అంశాలే చర్చల్లో భాగం అవుతున్నాయి. అందుకు కాంగ్రెస్ విజయం ఒక కారణమయితే, రెండోది రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కావడంగా చెప్పవచ్చు. ఈ రెండింటికి తోడు ఆర్టీసీ సంస్థ పట్ల అవగాహన ఉన్న పొన్నం ప్రభాకర్ ట్రాన్స్‌పోర్టు మినిస్టరుగా లభించడం ఆర్టీసీ కార్మికులకు కలిసి వచ్చిన అదృష్టంగా భావించాలి. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసిన రెండో రోజునే ప్రగతి భవన్ రాజరికపు గోడలను బద్దలు కొట్టడం, ప్రజా దర్బార్ నిర్వహించడం, ఆరింటిలో రెండు గ్యారెంటీలను విజయవంతంగా అమలు చేయడంతో, ఎన్నికల మానిఫెస్టోలో పొందుపర్చిన ఆర్టీసీ హామీలు కూడా అతి త్వరలో కార్య రూపం దాలుస్తాయని కార్మికులు కొండంత ఆశతో ఎదురు చూస్తున్నారు. ఆర్టీసీ కార్మికుల రెక్కల కష్టానికి ఫలితం దక్కే రోజులు ఆసన్నమయ్యాయి. ఆర్టీసీ కార్మికులకు ఇది వసంత మేఘ గర్జన. మేట వేసిన సమస్యలను పరిష్కరించుకోవడానికి ఇంతకు మించిన సమయం కాని మరొకటి రాదు. గాలి వాటం చూసి ధాన్యం తూరు పార పట్టాలి. దురదృష్టవశాత్తు ఈ సందర్భంలో లౌక్యంగా, ఐక్యంగా వ్యవహరించాల్సిన మన నాయకులు విడివిడిగా ఊరేగుతున్నారు. దీని వలన సమిష్టి లాభానికి గండి పడే అవకాశం ఉంది. ఏరకంగా చూసినా ఆ నలుగురూ(రాజిరెడ్డి, అశ్వద్ధా మరెడ్డి, హనుమంత్, అబ్రహం) కాంగ్రెస్ అనుబంధమే. ఎందుకో కానీ ఆ నలుగురు ఒకే వేదిక పైకి రాలేకపోతున్నారు. ఇప్పుడున్న సాను కూల వాతావరణంలో ఆ నలుగురూ ఒక్కటై చెయ్యి కలిపితే ఆర్టీసీ కార్మికుల సమస్యలు ఒకటి రెండు రోజుల్లోనే గంప గుత్తగా పరిష్క రించబడతాయి. వాస్తవానికి ఈ నలుగురు కూడా నేడు కాంగ్రెస్ పార్టీకి నమ్మకమైన మద్దతుదారులే, కానీ వీరి కార్యాచరణ మాత్రం రైలు పట్టాలను పోలివున్నాయి. ఈ చోద్యాన్ని చూసిన ఒక జర్నలిస్టు మిత్రుడు ఒక సమయోచితమైన పోలకతో వీరి వ్యవహార శైలిని ఉదహరించాడు. ఈ కథలో ముగ్గురూ డాక్టర్లే. పేదలకు వైద్యం చేయాలనుకున్నారు. కానీ వారికున్న ఇగో వలన విడివిడిగా ఆసుపత్రులు పెట్టుకున్నారు. వినూత్నంగా ఉండాలని బోర్డులు రూపొందించుకున్నారు. ఒకరు ప్రశూతి వైద్యశాల(గర్భిణీ స్త్రీలకు మాత్రమే) అని రాయించుకున్నారు. మరొకరు ప్రసూతి వైద్యశాల (స్త్రీలకు మాత్రమే) అనే బోర్డు తగిలించుకున్నారు. ఆర్టీసీలో నాయ కుల జెండాలు, ఎజెండాలు ఒక్కటిగా ఉన్న, ఎందుకో మరి అందరూ ఒకే వేదిక మీదకు రాలేకపోతున్నారు. ఈ కీలక సమయంలో కార్మికులు, నాయకులకు అనుచరులుగా ఉండే కంటే మార్గ దర్శకులుగా ఉంటేనే మనం ఆశించిన ఫలితం దక్కుతుంది.

# క్రీడలతో మానసిక ఉల్లాసం

*మహబూబాబాద్, డిసెంబర్12, ప్రభాతవార్త*

దివ్యాంగులకు క్రీడలు మానసికోల్లాసాన్ని ఇస్తాయని మహబూబాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ డేవిడ్ అన్నారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా మంగళవారం స్థానిక ఎన్.టి.ఆర్ స్టేడియంలో దివ్యాంగులకు నిర్వహించిన క్రీడా పోటీలను అదనపు కలెక్టర్ డేవిడ్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలతో శారీరక దారుడ్యం పెరుగుతుందన్నారు. మానసిక ఒత్తిడిలో ఉన్న వారికి క్రీడలు ఎంతో అవసరం అన్నారు. తాము దివ్యాంగులమని ఎవరు ఆలోచించకుండా అన్నిరంగాల్లో సకలాంగులతో పోటీపడాలన్నారు. క్రీడల్లో గెలుపుఓటములు సహజమని దివ్యాంగులందరు ఐకమత్యంతో ఉండాలన్నారు. చదరంగం ఆటలో పురుషుల విభాగంలో జిల్లా మొదటిస్థానంలో జమ్ముల వేణు, ద్వితీయ స్థానంలో డి.విజయ్‌కుమార్, మహిళా విభాగంలో డి.భాగ్య, మాధురిలు నిలిచారు. క్యారంబోర్డులో పురుషుల డబుల్స్ విభాగంలో మొదటిస్థానంలో సుదర్శన్-రాజు, ద్వితీయ స్థానంలో బి.ఉపేందర్‌గౌడ్-డి.విజయ్‌కుమార్‌లు నిలువగా మహిళా విభాగంలో భాగ్య, శైలు గెలుపొందారు. ట్రైసైకిల్ విభాగంలో మొదటి, రెండవ స్థానంలో సుధాకర్, మహేష్‌లు నిలిచారు. ఈ కార్యక్రమంలో సీఈవో రమాదేవి, జిల్లా సంక్షేమ అధికారిణి ఆర్.వరలక్ష్మి, డిఎంహెచ్‌వో అంబరీష, డిఈవో రామారావు, స్పోర్ట్స్ ఆఫీసర్ అనిల్, సిడిపివో డేబోరా, పిఈటి అసోసియేషన్ జిల్లా సెక్రటరీ బి.చాంప్లానాయక్, పద్మావతి, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, వీరభద్రం, ప్రవీణ్, రాజకుమారి, అరుణ, శ్రీనివాసులు, బిక్షపతి, వెంకన్న, జిల్లా పిడబ్ల్యూడి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మిచెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే నాయిని

ప్రభాతవార్త-సుబేదారి:
హన్మకొండలోని అంబేద్కర్ భవన్‌లో మంగళవారం కాజీపేట 47, 48, 61, 62, 63 డివిజన్ మరియు హన్మకొండ 31, 49వ డివిజన్‌కు చెందిన లబ్ధిదారులకు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా అర్హులైన లబ్ధి దారులకు సంక్షేమ పథకాలను ఈ ప్రభుత్వం అంది స్తుందని. ఎవరు కూడా దళారుల చేతిలో మోస పోవద్దని అన్నారు. ఈ నెల 15వ తేదీ దాటితే కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదా



రులకు నిధులు వేనక్కి వెలుతాయి కాబట్టే ఇంత మంది కుటుంబాలను ఇబ్బంది పెట్టకూడదనే ఉద్దేశంతోనే ఎమ్మార్వో, కార్పో రేటర్లు అందరూ కలిసి అత్య వసర సమావేశ పరిచి లబ్ది దారు లకు చెక్కులు అంద జేయడం జరి గిందని అన్నారు. ఈ కార్యక్ర మంలో హన్మకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, కార్పొ రేటర్లు తోట వెంకటేశ్వర్లు, జక్కుల రవీందర్ యాదవ్, పోతుల శ్రీమాన్, సయ్యద్ విజయ శ్రీ రజాలి, మాజీ కార్పొరేటర్ మహ మ్మద్ అబూబాకర్, సయ్యద్ రజాలి, జిల్లా మైనారిటీ సెల్ చైర్మన్ మీర్జా అజీజుల్లా బేగ్ తదితరులు పాల్గొన్నారు.

# మాడ వీధుల నిర్మాణ పనులు ప్రారంభించండి

**వరంగల్ (పశ్చిమ) ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**
**కుడా వైస్ చైర్మన్‌తో కలిసి నిర్మాణ పనులపై సమీక్ష**

ప్రభాతవార్త ప్రతినిధి,వరంగల్
చరిత్రకు నిలయమైన వరంగల్ భద్రకాళీ ఆయల మాడ వీధుల పనులు వెంటనే ప్రారంబి ంచాలని వరంగల్ (పశ్చిమ) శాసన సభ్యులు



నాయిని రాజేందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం కాకతీయ పట్టణా భివృద్ధి సంస్థ (కుడా) కార్యాలయంలోని సమావేశ మందిరంలో కుడా వైస్ చైర్మన్ షేక్ రిజ్వాన్ బాషా, ఆలయ అధికారులు, ఇంజనీరింగ్ అధి కారులు, అర్చకులతో ఏర్పాటు చేసిన సమా వేశంలో ఎమ్మెల్యే సమర్థవంతంగా నిర్వ హించు టకు తగు సూచనలు చేశారు. ఈ సంద ర్భంగా శాసన సభ్యులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం టెంపుల్ టూరిజాన్ని ప్రోత్స హించ దానికి తగు చర్యలు చేపట్టడం జరుగు తుందన్నారు. మాడ వీధుల నిర్మాణానికి ప్రభుత్వం 30 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని, ఆలయ చుట్టూ 60 శాతం నిర్మాణ పనులను చేపట్టి తొలిదశలో భాగంగా రూ.11 కోట్ల పనులకు టెండర్ ప్రక్రియ పూర్తియినందున ఆ పనులు వెంటనే ప్రారంభించుటకు చర్యలు



చేపట్టాలని ఎ మ్మెల్యే అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పోతుల శ్రీమాన్, తోట శేషుభారతి, కుడా సిపిఒ అజిత్ రెడ్డి, భద్రకాళి ఆలయ ఈఓ శేషు భారతి, ఈఈ భీమ్ రావు, స్మార్ట్ పిఎంసి ఆనంద్ ఒలేటి, ఆలయ ప్రధాన అర్చకులు భద్రకాళి శేషు, ఇంజనీరింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కేయూ యురోపియన్ యూనియన్ యూనివర్శిటీతో అవగాహన ఒప్పందం

ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 12 ప్రభాతవార్త :
కేయూ బయోటెక్నాలజీ విభాగ ఆచార్యులు ఆచార్య ఎ.సదానందం, డాక్టర్ శాస్త్రీతో ఉన్న అవగాహన ఒప్పందంలో భాగంగా యురోపియన్ యూనియన్, హంగేరి నగరంలో ఇన్స్టిట్యూట్ ఆఫ్ ప్లాంట్ బయోటెక్నాలజీ, బయోలాజికల్ రిసెర్చ్ సెంటర్ గ్రూప్ లీడర్ ఆచార్య లాసజోల్ సజ్బదోస్ విశ్వవిద్యాలయ బయోటెక్నాలజీ విభాగాన్ని సందర్శించి విద్యార్థులతో బొటనికల్ రంగంలో వస్తున్న విస్తృత మార్పులు, అవకాశాలు, కొలాబరేషన్‌తో ఉన్న ఉపయోగాలు, ప్రయోగపరంగా విద్యార్థులకు, పరిశోధకులకు ఉన్న అవకాశాలు వివరించారు. ఇన్స్టిట్యూట్ ఆఫ్



ప్లాంట్ బయోటెక్నాలజీ, బయోలాజికల్ రసెర్చ్ సెంటర్ గ్రూప్ లీడర్గా విశ్వవిద్యాలయాన్ని సందర్శించినట్లు ఒప్పందంలో భాగంగా ఆచార్య లాసజోల్ సజ్బదోస్ తన పర్యవేక్షణ విభాగంలో డాక్టర్ రామకృష్ణ పీహెచ్‌డీ కొరకు, మరొక పరిశోధకుడు డాక్టర్ శ్రీనివాస్ పీడీఎఫ్‌కు గైడ్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ ఒప్పందంలో భాగంగా కేయూ బోటనీ బయోటెక్నాలజీ, మైక్రోబయాలజీ విభాగ విద్యార్థులతో వివిధ పరిశోధన విషయాలు పంచుకున్నారు. ఈ అవగాహన ఒప్పందంలో భాగంగా తమ రీసెర్చ్ ల్యాబ్‌లో పరిశోధనలు తన పర్యవేక్షణలో కొనసాగించ వచ్చునని తెలిపారు. పరిశోధన రంగంలో ఉత్సా హం ఉన్న విద్యార్థులను ప్రోత్స హిస్తానని అన్నారు. వీసీ ఆచార్య తాటికొండ రమేష్, రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాసరావుతో కలిసి ఆచార్య లాసజోల్ సజ్బదోస్‌ను సన్మా నించారు. కార్యక్రమంలో అడ్జెంక్ట్ ఆచా ర్యులు ఆచార్య ఎ.సదానందం, ఆచార్య ఎన్.రామ స్వామి, మహిళా ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎం.సదానందం, క్యాంపస్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బి.సురేష్‌లాల్ పాల్గొన్నారు.

## కామర్స్‌విభాగంలో రీసెర్చ్ మెథడాలజీ గోడపత్రిక ఆవిష్కరణ

ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 12 ప్రభాతవార్త :
ఈనెల 16న మధ్యాహ్నం 2గంటలకు విశ్వవిద్యాలయ కామర్స్ కళాశాల సెమినార్ హాల్‌లో విశ్వవిద్యాలయ పరిధిలోని కళాశా లల కామర్స్ విభాగ పీజీ ఆచా ర్యుల కొరకు రీసెర్చ్ మెథ



డాలజీ అండ్‌రిపోర్ట్ రైటింగ్‌పై కార్యశాల నిర్వహిస్తున్నట్లు, దీనికి సంబంధించిన గోడపత్రికను వైస్‌చాన్సలర్ ఆచార్య తాటికొండ రమేష్, రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాసరావుతో కలిసి ఆవిష్కరించారు. విశ్వ విద్యాలయ పరిధిలోని కళాశాలల కామర్స్ ఆచార్యులు హాజరు కావాలని తెలియచేశారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్.నరసింహా చారి, పాఠ్యప్రణాళిక అధ్యక్షులు ఆచార్య రాజేందర్ కట్ల, అడ్జెంక్ట్ ఆచార్యులు ఆచార్య పి.కృష్ణమూర్తి, ఒప్పంద అధ్యాపకులు డాక్టర్ కటకం ఫణీంద్ర, సహాయ రిజిస్ట్రార్ డాక్టర్ పృధ్వీరాజ్ పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో విద్యార్థి మృతి

భూపాలపల్లి రూరల్, డిసెంబర్ 12, ప్రభాతవార్త
జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని రియలన్స్ పెట్రోల్‌బంక్ వద్ద మంగళవారం రాత్రి చెల్పూర్ నుండి భూపాలపల్లికి స్కూటీపై వస్తుండగా



తోటపల్లి అభిజిత్ రెడ్డి(25) లారీ ఢీకొని అక్కడికక్కడే మృత్యువాత పడ్డాడు. అతని వెంట ఉత్తరప్రదేశ్‌కు చెందిన వ్యక్తి గాయపడినట్లు తెలిసింది. అతనిని జిల్లా కేంద్రం లోని వంద పడకల హస్పి టల్‌కు తరలించి నట్లు సమాచారం. మృతుడి తండ్రి నాలుగు నెలల క్రితమే అనా రోగ్యంతో మర ణించినట్లు తెలిసింది. మృతుడి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు భూపాలపల్లి పోలీసులు తెలిపారు.




## ఎమ్మెల్యేను కలిసిన హ్యూమన్‌రైట్స్ చైర్మన్

పెద్దవంగర,డిసెంబర్12,ప్రభాతవార్త



ఇటీవల జరిగిన ఎన్నికల్లో పాలకుర్తి ఎమ్మెల్యేగా కాంగ్రెస్‌పార్టీకి చెందిన మామి డాల యశస్విని‌రెడ్డిని, నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డిని పెద్ద వంగర మండల హ్యూమన్‌రైట్స్ చైర్మన్ కుమ్మరిరామ్మూర్తితో పాటు వడ్డేకొత్తపల్లి గ్రామానికి చెందిన ఫ్రెండ్స్‌యూత్ సభ్యులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి పూలబొకే అందించి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నా గెలుపుకు సహకరించిన హ్యూమన్‌రైట్స్ సభ్యులు, యువజన సంఘం సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రమేష్, ఎల్లయ్య, యాకన్న, సంతోష్, తెలంగాణయూత్ అధ్యక్షులు కిరణ్‌చారి, సభ్యులు సంపత్, స్వామి, బీరన్న, ఫ్రెండ్స్‌యూత్ అధ్యక్షులు బొల్లు స్వామి చరణ్, సభ్యులు అరుణ్‌కుమార్, స్వామి, మధు, జోష్, జోష్, పరశురాములు, ప్రశాంత్, జనార్థన్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## కేయూలో ఘనంగా అంతర్జాతీయ వికాలాంగుల దినోత్సవం

ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 12 ప్రభాతవార్త :



జీవితం గొప్పది, జీవితంపై పోరాటం చేయాలని కేయూ వీసీ ఆచార్య తాటికొండ రమేష్ అన్నారు. విశ్వవిద్యాలయ సెనెట్‌హాల్‌లో మంగళవారం ఉదయం విశ్వవిద్యాలయ దివ్యాంగుల సెల్ సంచాలకులు డాక్టర్ ఎ.రాజు అధ్యక్షతన నిర్వహించిన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్స వం సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసి ఉద్యోగులు, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఆత్మవిశ్వాసంతో ఉండాలని, మన బలాలపై మనకు నమ్మకం, విశ్వాసం ఉండాలని అన్నారు. అన్నింటికి మించి మానసిక బలం గొప్పదన్నారు. కార్యక్రమంలో ఈరోపియన్ యూనియన్, హంగేరి దేశానికి చెందిన బయోలాజికల్ రీసెర్చ్ సెంటర్ ఆచార్యులు ఆచార్య లాసజోల్ సజ్బదోస్ మాట్లాడుతూ ప్రతీ అవకాశాన్ని మరవద్దని, సమస్యలపై కాకుండా పరిష్కారాలపై దృష్టిపెట్టాలన్నారు. మన ఆత్మత, ఆసక్తి మనలను ముందుకు నడిపిస్తుందన్నారు. తల్లిదండ్రులను మరవద్దని తెలిపారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాసరావు, క్యాంపస్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచరి అబి సురేష్‌లాల్, విశ్వవిద్యాలయ వికలాంగుల సంఘం అధ్యక్షులు సాంబశివరావు, బోధన బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కేయూ ఫార్మసీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ కార్యక్రమం

ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 12 ప్రభాతవార్త :
కేయూ ఫార్మసీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాంను కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ప్రసాద్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ శశిధర్ ఇతర అధ్యాపకులతోపాటు విద్యార్థులు పాల్గొని శ్రమదానం చేశారు.

జనగామ వార్త

# జిల్లా అభివృద్ధి పనులపై అధికారులతో కలెక్టర్ సమీక్ష

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి పనులు తదితర పనులపై జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య సమీక్ష సమావేశం నిర్వహించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా పంచాయతీరాజ్, మిషన్ భగీరథ, జనగామ పట్టణ మున్సిపల్ అధికారులతో గ్రామాల్లో పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులు, పరిశుభ్రత, తాగునీరు తదితర పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ శివలింగయ్య మాట్లాడుతూ జిల్లాలోని అన్ని గ్రామపంచాయతీలు, పట్టణంలో జరుగుతున్న పచ్చదనం పరిశుభ్రత, తడిచెత్త, పొడిచెత్త వేరుచేసి సేకరణ, విద్యుత్, తాగునీటి సరఫరాలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సుహాసిని, జిల్లా పంచాయతీ అధికారి రంగాచారి, మిషన్‌భగీరథ ఈఈ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ చంద్రమౌళి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.




## కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటవెంటనే తరలించాలి

**- అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్**

రఘునాథపల్లి, డిసెంబరు 12 ప్రభాతవార్త :



రఘునాథపల్లి మండలంలోని ఆయా ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలలో కొనుగోలు చేసిన ధాన్యంను వెంట వెంటనే తరలించాలని అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ సూచించారు. మంగళవారం అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ రఘునాథపల్లి మండలం ఖిలాషాపురం, అశ్వరావుపల్లి గ్రామాలలో పీఏసీఎస్, ఐకేపీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు చేసిన వెంట వెంటనే తరలించాలని సెంటర్ నిర్వాహకులను ఆదేశించారు. కేంద్రాలలో రైతులకు కావాల్సిన సదుపాయాలు కల్పించాలని కొనుగోలు చేసిన ధాన్యానికి గాను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. ఆయన వెంట డీఎస్‌ఓ రోజారాణి, డీఎం సివిల్ సప్లై ప్రసాద్, డీటీ శ్రీనివాస్, డీసీఓ రాజేందర్‌రెడ్డి, ఏపీఎం సారయ్య తదితరులు పాల్గొన్నారు.

## క్లినికల్ ట్రైనింగ్‌కు దరఖాస్తుల ఆహ్వానం

జనగామ టౌన్, డిసెంబరు 12 ప్రభాతవార్త : జనగామ జిల్లాలోని ఒకేషనల్ ఎంపీహెచ్‌డబ్ల్యు అండ్ ఎంఎల్‌టీ విద్యార్థిని విద్యార్థులు ఈసంవత్సరానికి సంబంధించిన క్లినికల్ శిక్షనను ఒకేషనల్ కోర్సు విద్యార్థిని విద్యార్థులు 2020-21, 2021-22, 2022-23 వరకు ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో శిక్షణ ఇవ్వబడుతుందని డీఐఈవో అధికారి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. శిక్షణకోసం దరఖాస్తు చేసుకునేందుకు గాను ఈనెల 11నుంచి 31వరకు చివరి తేదీ అని జిల్లా కలెక్టర్ కాంప్లెక్స్‌లోని డీఐఈవో కార్యాలయం రూమ్ నెంబర్ 20లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తు చేసుకునేందుకు గాను ఎస్ఎస్‌సీ మెమో, ఇంటర్‌మీడియట్ పాస్‌మెమో, కులధ్రువీకరణ పత్రం, ఆధార్‌కార్డు, పాస్‌ఫోటోసైజ్ ఫోటోలు, జిరాక్స్‌లతో డీఐఈవో కార్యాలయంలో సంప్రదించాలని, ఇతర వివరాలకు 9490362648 ఫోన్‌నంబర్‌ను సంప్రదించాలని పేర్కొన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తికి ఆర్థికసాయం

బచ్చన్నపేట, డిసెంబరు 12 ప్రభాతవార్త : మండలంలోని కొన్నె గ్రామానికి చెందిన యాట పోషయ్య నీలిమ ఆస్పత్రిలో అనారోగ్యంతో చేరగా ఆయనను బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కోడూరు శివకుమార్ గౌడ్ పరామర్శించారు. ఈసందర్భంగా వారి కుటుంబానికి మనోధైర్యం చెప్పి వైద్యం ఖర్చుల నిమిత్తం రూ.5వేలు ఆర్థికసాయం అందచేశారు. సర్జరీ నిమిత్తం రక్తం అవసరం కావడంతో వారికి రక్తదానం చేసిన శివకుమార్‌గౌడ్ తన ఉదారతను చాటుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేద కుటుంబాలను ఆదుకోవడంలో ముందుంటానని అన్నారు. కార్యక్రమంలో గ్రామానికి చెందిన పిట్టల బాలరాజ్, గొట్టె రవి, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.



## ధరావత్ తండా సర్పంచ్‌పై అవినీతి ఆరోపణలు

**- సమాచార హక్కుచట్టంకింద వివరాలు కోరిన గ్రామస్తులు**

దేవరుప్పుల, డిసెంబరు 12 ప్రభాతవార్త :



దేవరుప్పుల మండలం ధరావత్ తండా సర్పంచ్ గత ఐదు సంవత్సరాలుగా గ్రామపంచాయతీ నిధుల్లో పెద్దఎత్తున అక్రమాలకు, అవినీతికి పాల్పడ్డాడని గ్రామస్తులు ఆరోపించారు. ఈ నేపథ్యంలో గత ఐదుసంవత్సరాలుగా గ్రామానికి కేటాయించిన నిధులు, చేసిన ఖర్చులు వాటికి సంబంధించిన బిల్లుల వివరాలను అందచేయాలని పంచాయతీ కార్యదర్శికి గ్రామ అధ్యక్షుడు ధరావత్ రవీందర్ సమాచార హక్కు చట్టం ద్వారా దరఖాస్తు అందచేశారు. వారం రోజుల్లోగా కోరిన వివరాలు అందచేస్తానని కార్యదర్శి హామీ ఇచ్చారని రవీందర్ తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఓయూ జేఏసీ నాయకులు ఇప్ప పృథ్వీరెడ్డి, తండా సీనియర్ నాయకులు దేవానాయక్, కిషన్, లక్ష్మణ్, మహిళా అధ్యక్షురాలు సావిత్రి, ఉపాధ్యక్షుడు నరేష్, యూత్ అధ్యక్షుడు కిరణ్, యువజన నాయకులు రాము, బాలాజీ, నర్సింహ, సోషల్ మీడియా ఇన్‌చార్జి బిక్కు, బానోతు రవి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన సోషల్‌మీడియా టీం

పాలకుర్తి, డిసెంబరు 12 ప్రభాతవార్త :



పాలకుర్తి మండలం తొర్రూరు పట్టణ కేంద్రంలో నియోజకవర్గం ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డిలను టీపీసీసీ సోషల్ మీడియా స్టేట్ సెక్రటరీ పెండ్యాల వంశీకృష్ణ ఆధ్వర్యంలో మంగళవారం తొర్రూరు క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియచేశారు. ఎమ్మెల్యేను కలిసి శుభాకాంక్షలు తెలిపిన వారిలో పాలకుర్తి నియోజకవర్గం కోఆర్డినేటర్ నక్క యాకస్వామి, తొర్రూరు బ్లాక్ కోఆర్డినేటర్ గంధం సతీష్, పాలకుర్తి బ్లాక్ కోఆర్డినేటర్ కొండ శ్రీను, తొర్రూరు మండల కోఆర్డినేటర్ కాసర్ల రవికుమార్, పెద్దవంగర మండల కోఆర్డినేటర్ ఎరుకల సమ్మయ్యగౌడ్, రాయపర్తి కోఆర్డినేటర్ బండి రాజేంద్రప్రసాద్, కొడకండ్ల మండల కోఆర్డినేటర్ బత్తుల వెంకన్న, దేవరుప్పుల మండల కోఆర్డినేటర్ గానుపాక ప్రదీప్, రాయపర్తి కోఆర్డినేటర్ ఉబ్బని నవీన్, తొర్రూరు కోఆర్డినేటర్ బత్తిని రోహిత్‌కుమార్, బొమ్మెర చంద్రమౌళి తదితరులు ఉన్నారు.

## సెంట్రింగ్ యూనియన్ మండల నూతన కమిటీ ఎన్నిక

బచ్చన్నపేట, డిసెంబరు 12 ప్రభాతవార్త :



బచ్చన్నపేట మండలకేంద్రంలోని స్థానిక పెద్దమ్మగుడి ఆవరణలో సెంట్రింగ్ యూనియన్ నూతన సమావేశం ఏర్పాటుచేసి నూతన మండల కమిటీ ఎన్నుకోవడం జరిగింది. బచ్చన్నపేట మండల అధ్యక్షులుగా మానుపాటి నరసింహులు, ఉపాధ్యక్షులుగా ఎద్దు హరీష్, ప్రధాన కార్యదర్శిగా నీలం కరుణాకర్, సహాయ కార్యదర్శిగా యాట మహేందర్, కోశాధికారిగా పిట్టల నరేష్, ఆర్గనైజర్‌గా బొల్లారం స్వామి ఎన్నికయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికుల పక్షాన ప్రభుత్వాలు నిలబడి కార్మికులకు సంక్షేమ పథకాల్లో ప్రాధాన్యతను ఇవ్వాలని ప్రతీ కార్మికునికి ఇన్సూరెన్స్ ఈఎస్ఐ హాస్పటల్ సౌకర్యంతోపాటు ప్రతీ కార్మికుడికి ద్విచక్ర వాహనాలను అందించాలని 1996చట్టాన్ని పూర్తిగా అమలుచేయాలని అన్నారు. కార్యక్రమంలో ముఖ్య సలహాదారులుగా దేవి కరుణాకర్, కొన్నె నరేందర్, వంజాల శ్రీనివాస్, మల్ల సంపత్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సభ్యులుగా సతీష్, రఘుచంద్రమౌళి, ప్రశాంత్ సాగర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## షార్ట్‌సర్క్యూట్‌తో టాటా ఏసీ దగ్ధం

చిల్పూర్, డిసెంబరు 12 ప్రభాతవార్త : చిల్పూర్‌మండలం వంగాలపల్లి గ్రామ సమీపంలో టాటాఏసీ వాహనం దగ్ధమైన సంఘటన మంగళవారం జరిగింది. సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి.. ప్రయాణీకులతో కలిసి వెళ్తున్న వాహనం లో అకస్మాత్తుగా షార్ట్‌సర్క్యూట్ జరిగి వాహనం నుంచి మంటలు చెలరేగాయని, దీంతో అప్రమత్తమైన డ్రైవర్ వాహనాన్ని నిలిపివేసి ప్రయాణీకులను కిందికి దింపివేయడంతో పెనుప్రమాదం తప్పిందన్నారు. ఈసంఘటనలో టాటాఏసీ వాహనం పూర్తిగా కాలిపోయింది. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకుని కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ప్రభుత్వ సంక్షేమ ఫలాలు లబ్దిదారులకు అందేలా కృషి చేయాలి

గార్ల, డిసెంబర్12 ప్రభాతవార్త: రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ ఫలాలు అర్హులైన లబ్దిదారులకు అందేలా అధికారులు కృషి చేయాలని ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య అన్నారు. నూతనంగా ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం చేసి మొదటి సారిగా మండల కేంద్రంలోని సొసైటి కార్యాలయంలో మండల అధికారులతో సమీక్షాసమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా అధికారుల శాఖల పనితీరును సంబందిత అధికారులను అడిగి వివరాలను తెలుసుకొని పలుసూచనలు, సలహాలు చేశారు. ప్రజలకు అందుబాటులో ఉంటు ప్రజలకు మెరుగైన సేవలను నిబద్ధతతో సక్రమంగా నిర్వహించాలని, శాఖల పనితీరును మెరుగు పరుచుకోవాలని ఆయన సూచించారు. జడ్పిటిసి జాటోత్ ఝాన్సిలక్ష్మీ, సొసైటి చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, మండల అధికారులు ఎంపిడిఓ రవీందర్, కావటి రామారావు, భూక్యా పూల్‌చంద్, పాల్గొన్నారు.

# అయ్యప్ప దేవాలయంలో మహా అన్నదాన కార్యక్రమం



**నర్సంపేట, డిసెంబర్ 12, ప్రభాతవార్త**

నర్సంపేట పట్టణం యందు శ్రీ శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయ ప్రాంగణంలో ఆలయ సేవ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శింగిరి కొండ మాధవశంకర్ గుప్తా ఆధ్వర్యంలో మంగళవారం 27వ మహా అన్నదాన కార్యక్రమంలో దాతలుగా ఆలయ చైర్మన్ చేతుల మీదుగా నూతన వస్త్రాలను ధరించిన బాస మొగిలి లక్ష్మి, జిడికల్లు నవత ఆటోమొబైల్స్ నర్సంపేట మదనపల్లి సతయనారాయణ రమాదేవి అరవింద్ రైస్ మిల్లు సూచన ప్రసాద్ రమాదేవి కాజా ప్రదీప్ శ్వేత జస్వంత్ జైష్ణవి అమెరికా వాస్తవ్యులు గర్భగుడిలో స్వావివారికి అర్చకులు దాతల నామ గోత్రంతో పూజలు నిర్వహించగా స్వామివారి నైవేద్యాన్ని మాలదార స్వాములకు భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాదారపు చంద్రశేఖర్ గుప్తా, దొడ్డ రవీందర్ గుప్తా, శ్రీరాం ఈశ్వరయ్య, చింతల కమలాకర్ రెడ్డి, శ్రీరాముల శంకరయ్య, వంగేటి గోవర్ధన్ గుప్తా, ఇరుకుల్ల వీరలింగం, దొడ్డ వేణు, గురుస్వాములు సంజీవరావు, అర్చకులు దేవిశ్ మిశ్ర, నిరాకర సాహు, ఆలయ కమిటీ సభ్యులు, వంటశాల బృందం, గుమస్తాలు, దాతల బంధుమిత్రులు పలు గ్రామాల నుండి భక్తులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ విద్యార్థులకు అవగాహన సదస్సు




**చెన్నారావుపేట, డిసెంబర్ 12, ప్రభాతవార్త**

స్థానిక నర్సంపేట జయముఖి ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం రోజున కళాశాల ఆవరణంలో ఏఐసీటీఈ ఐడియా ల్యాబ్ ఆధ్వర్యంలో ఇండర్మీడియట్ రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు ప్రపంచంలో మారుతున్న మార్పులకు అనుగుణంగా విద్యార్థులు నూతన టెక్నాలజీనీ పెంపొందించుకుంటు ఎంచుకున్న రంగాల్లో రాణించాలని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వీ.జానకి తెలిపి ఐడియా ల్యాబ్‌లో వివిధ పరికరాలు వాటి ఉపయోగాలను విద్యార్థులకు క్లుప్తంగా వివరించారు. క్రమశిక్షణతో కూడిన ప్రతిభను కనబర్చితేనే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని, చదువుకు పరిమితం కాకుండా సాంస్కృతిక, క్రీడా రంగంలో కూడా రాణించాలని, కళాశాల స్థాయిలోనే సాంకేతిక మెళుకువలను నేర్చుకోవాలని, సర్టిఫికేషన్ ప్రోగ్రాం చెయ్యడం ద్వారా సులభంగా ఉద్యోగ అవకాశాలు పొందవచ్చని తెలిపారు. కళాశాల యాజమాన్యం శ్రీ శంకరరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు పోటీ తత్వాన్ని పెంపొందించుకొని ఎంచుకున్న రంగాల్లో రాణించాలని విద్యార్థులకు మోటివేషన్ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల యాజమ్యాం శంకర్‌రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ విజనానకి, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ విభాగ అధిపతులు డా.పి.శ్రీనివాసరావు, హమీద్‌పాషా, డీ.రజినికుమార్, జవహార్, సందాని, వివిధ విభాగ అధిపతులు, అధ్యాపక బృందం, ఇంటర్మీడియట్ విద్యార్థులు పాల్గొన్నారు.

# బాల్యవివాహాల నిర్మూళన గురించి అవగాహన సదస్సు



**నెక్కొండ, డిసెంబర్ 12, ప్రభాతవార్త**

మండలంలోని సూరిపల్లి గ్రామం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎఫ్ఎంఎం సోషల్ సర్వీస్ సొసైటి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో బాల్యవివాహాల నిర్మూలన గురించి బాలబాలికలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బి.పరమేశ్వర్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ అక్రమ రవాణా నిర్మూలన కొరకు సమాజంలో అన్ని వర్గాల ప్రజలు శక్తి వంచన లేకుండా కృషి చేయాల్సిన అవసరం ఉందని తెలియజేశారు. అక్రమ రవాణా గురించి విద్యార్థి దశలోనే అవగాహన కలిగి ఉండి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ అక్రమ రవాణాకు ముఖ్యంగా ఆడపిల్లలు, మహిళలే ఎక్కువగా గురి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అపరిచిత వ్యక్తుల ఆకర్షణీయమైన మాయమాటల వలలో పడకుండా, వారు చూపే ప్రలోభాలకు గురి కాకుండా నిరంతరం అప్రమత్తంగా ఉండి ఎవ్వరి మీద నైనా ఏ మాత్రం అనుమానం కలిగినా వెంటనే చైల్డ్ హెల్ప్‌లైన్ 1098, పోలీస్ 100 టోల్‌ఫ్రీ నెంబర్స్‌కి కాల్ చేసి సహాయం తీసుకొని రక్షణ పొందవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం పరమేశ్వర్, సీనియర్ ఉపాధ్యాయుడు ఎం.శ్రీనివాస్, ఉపాధ్యాయ సిబ్బంది రవీందర్, రమేష్, నర్సింగరావు, శాంతిపతి, పీఈటీ రాంబాబు, అంగన్వాడీ టీచర్ నిర్మల, బాలబాలికలు పాల్గొన్నారు.

## దివ్యాంగులకూ ఉచిత ప్రయాణం కల్పించాలి



**నల్లబెల్లి, డిసెంబర్ 12, ప్రభాతవార్త**

ఇటీవల కొత్తగా ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్టీసి బస్సుల్లో దివ్యాంగులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని దివ్యాంగుల హక్కుల జాతీయ వేధిక జిల్లా అద్యక్షుడు అడ్డ రాజు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అమలు చేస్తున్న మహిళలకు ఉచిత బస్సు సౌకర్యంతో పాటు దివ్యాంగులకు సైతం వర్తింప చేయాలని ఆయన కోరారు. ఇచ్చిన హామీలలో భాగంగా మహిళలకు ఉచిత ప్రయాణం నెరవేర్చిన ప్రభుత్వం దివ్యాంగులకు సైతం ఈ అవకాశాన్ని కల్పించాలన్నారు. దివ్యాంగులు అన్ని వర్గాల కంటే వెనుకబడి ఉన్నామని ఇది గమణించి రాష్ట్ర ప్రభుత్వం ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



**దుగ్గొండి, డిసెంబర్ 12, ప్రభాతవార్త**

మండలంలోని చాపల బండ గ్రామానికి చెందిన యాదగిరి రాజ్‌కుమార్ ఇటీవల విద్యుత్ షాక్‌తో మృతిచెందారు. మృతుడి కుటుంబానికి పిఆర్ టియు మండల శాఖ అధ్యక్షుడు పరుపాటి సుధాకర్‌రెడ్డి కుటుంబాన్ని పరామర్శించి ఆరువేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. వివ రాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మందపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కర్ణకంటి రాంమూర్తి, నాయిబ్రాహ్మణులు శ్రీరాముల రమేష్, యాదగిరి లక్ష్మీనారాయణ, యాదగిరి రాములు, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## ఎమ్మెల్యే దొంతిని మర్యాదపూర్వకంగా కలిసిన నర్సంపేట కాంగ్రెస్ నాయకులు



**నర్సంపేట, డిసెంబర్ 12, ప్రభాతవార్త**

నర్సంపేట ఎమ్మెల్యే పెద్దలు జనహృతయ నేత దొంతి మాధవరెడ్డి నూతన ఎమ్మెల్యేగా గెలుపొందిన సందర్భంగా మంగళవారం హన్మకొండలోని వారి స్వగృహంలో కలిసి పుష్పగుచ్చం అందించి శాలువాలతో సత్కరించిన నర్సంపేట టౌన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పంబి వంశీకృష్ణ, నర్సంపేట కాంగ్రెస్ కార్యదర్శి చిప్పనాగ, బిట్ల మనోహర్, అప్పల శ్రీకాంత్, చెన్నబోయిన సాయి, శ్రవణ్, దాసు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కార్తీకదీపం వేడుకలు



**నల్లబెల్లి, డిసెంబర్ 12, ప్రభాతవార్త**

నల్లబెల్లి మండల కేంద్రంలో శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణంలో కార్తీకదీపం వేడుకలు ఘనంగా జరిగాయి. కార్తీక మాసం చివరి రోజు సందర్భంగా నల్లబెల్లి మండల కేంద్రంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణంలో కృత్రిమ కొనేరు ఏర్పాటు చేసి అందులో కార్తీకదీపం కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ముందుగా రాజరాజేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు అభిషేకాలు అనంతరం దేవాలయ అర్చకులు శ్రీనివాస శర్మ ప్రసాద వితరణ చేశారు. కోనేరులో మహిళలు దీపం ప్రమిదలతో చేసిన జ్యోతులను వదిలి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక భక్తులే కాక వివిధ గ్రామాల, వివిధ మండలాల భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

**నల్లబెల్లి, డిసెంబర్ 12, ప్రభాతవార్త**

మండల కేంద్రానికి చెందిన కోయల కోర్నెల్ తండ్రి కొమురయ్యతో పాటు మండలంలోని వేదనగర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు పెండ్లి సదయ్య తల్లి లక్ష్మి మృతిచెందగా ఈ ఇరువురి మృతుల కుటుంబాలను కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి మాలోతు రమేష్ పరామర్శించడంతో పాటు మృతదేహాలపై పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించడంతో పాటు ఘన నివాళి అర్పించారు. అనంతరం ఆ కుటుంబాలకు ప్రగాడ సానుభూతిని తెలియజేశారు. వీరి వెంట కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చార్ల శివారెడ్డి, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు ఎడాకుల సంపత్‌రెడ్డి, సొసైటి డైరెక్టర్ బత్తిని మహేష్, మాజీ ఎంపిటిసి జిల్లా మునేందర్, మాజీ సర్పంచ్ ఎరుకలి రవీందర్, బీసీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి నల్లగొండ సుధాకర్ తదితరులు ఉన్నారు.



జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# సింగరేణి భవిష్యత్ కోసం ఏఐటియుసిని గెలిపించాలి



భూపాలపల్లి, డిసెంబర్12, (ప్రభాతవార్త

సింగరేణి కార్మికుల భవిష్యత్ కోసం ఈనెల 27న జరిగే గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఏఐటియుసిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ భూపాలపల్లి బ్రాంచీ కార్యదర్శి మోటపలుకుల రమేష్ కార్మికులను కోరారు. భూపాలపల్లి ఏరియాలోని కేటికే 6వ గనిలో ఫిట్ సెక్రటరీ శ్రీనివాస్ అధ్యక్షతన గేట్‌మీటింగ్ నిర్వహించగా కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. ఏఐటియుసి గెలుపు సింగరేణి భవిష్యత్‌కు అవసరమని, గత పది సంవత్సరాలుగా టీబీజీకేఎస్ కార్మికుల హక్కులను కాలరాసిందని, కార్మికుల సమస్యలను గాలికి వదిలేసి ప్రభుత్వం పేరు చెప్పుకోని మెడికల్ దందాలు, పైరవీలకు మాత్రమే పరిమితం అయిందని అన్నారు. యాజమాన్యం వంచనచేరి కార్మికుల సమస్యలను పట్టించుకోలేదని, యూనియన్ నాయకులు తమ స్వార్థ ప్రయోజనాలను యాజమాన్యంకు తాకట్టు పెట్టారని విమర్శించారు. టీబీజీకేఎస్‌కు చెందిన నాయకులు ఇటీవల అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ అనుబంధ సంఘంలో చేరి పైరవీలు చేసుకోవచ్చనే నేపంతో ఆ యూనియన్‌లో చేరుతున్నారని అన్నారు. కార్మికుల పక్షాన నిరంతరం పోరాట కార్యక్రమాలు చేపడుతున్న ఏఐటియుసి చుక్క గుర్తుకు ఈనెల 27న జరిగే ఎన్నికల్లో ఓటు వేసి గెలిపించాలని కోరారు. నాయకులు విజేందర్, మాతంగి రాంచందర్, చంద్రమౌళి, కృష్ణమూర్తి, రాజన్న, కుడుదుల వెంకటేష్, గణేష్, లక్ష్మారెడ్డి, గోవర్ధన్, రాంబాబు, హనుమంతు, సత్యనారాయణ, నవీన్, మనోజ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## టీబీజీకేఎస్ మైనింగ్ స్టాఫ్ ఇంచార్జ్‌గా చక్రపాణి

భూపాలపల్లి, డిసెంబర్12, (ప్రభాతవార్త



తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం భూపాలపల్లి బ్రాంచీ మైనింగ్ స్టాఫ్ ఇంచార్జ్‌గా గడిపే చక్రపాణిని నియమించినట్లు బ్రాంచీ వైస్ ప్రెసిడెంట్ బడితెల సమ్మయ్య తెలిపారు. మందమర్రి ఏరియాలో బదిలీ వర్కర్‌గా సింగరేణిలో ఉద్యోగంలో చేరిన చక్రపాణి భూపాలపల్లి ఏరియాలోని కేటికే 6వ గనికి 2005లో బదిలీపై వచ్చారు. టీబీజీకేఎస్‌లో అంచలంచెలుగా ఎదిగి కార్మికుల మన్ననలను పొందారు. గుర్తించిన అదిష్టానం మైనింగ్ స్టాఫ్‌గా నియమించటం జరిగింది. తనకు పదవి ఇచ్చినందుకు టీబీజీకేఎస్ గౌరవ అధ్యక్షురాలు కవిత, అధ్యక్షులు బి వెంకట్రావ్, ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగర్ల మల్లయ్య, భూపాలపల్లి మాజీ ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి, బ్రాంచీ వైస్ ప్రెసిడెంట్ బడితెల సమ్మయ్యకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఐఎన్‌టియుసి మెనిఫేస్టో విడుదల

భూపాలపల్లి, డిసెంబర్12, (ప్రభాతవార్త



ఐఎన్‌టియుసి సింగరేణి ఎన్నికల మేనిఫెస్టోను మంగళవారం భూపాలపల్లి పట్టణంలోని భారత్ ఫంక్షన్ హాల్‌లో ఎంఎల్ఏ గండ్ర సత్యనారాయణరావు విడుదల చేశారు. ఈనెల 27న జరిగే సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో ప్రతి ఒక్కరు ఐఎన్‌టియుసి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని ఎంఎల్ఏ గండ్ర సత్యనారాయణరావు ఈ సందర్భంగా కోరారు. సింగరేణి కార్మికుల కోసం ఐఎన్‌టియుసి ఆరు గ్యారంటీలను అమలు చేస్తుందని, కార్మికుల పక్షాన నిలుస్తున్న ఐఎన్‌టియుసిని సింగరేణి ఎన్నికల్లో గడియారం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని సింగరేణి కార్మికులను కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టియుసి కేంద్ర కమిటీ ఉపాధ్యక్షులు పసునూటి రాజేందర్, బ్రాంచీ వైస్ ప్రెసిడెంట్ జోగ బుచ్చయ్య, నాయకుల రఘుపతిరెడ్డి, వేణుగోపాల్‌యాదవ్, మధుకర్‌రెడ్డి, బొడ్డు అశోక్, హుస్సేన్, శంకర్, శ్రీనివాస్, రత్నం సమ్మిరెడ్డి, అలీం, నవీన్, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి ఆధ్వర్యంలో ప్రపంచ వికలాంగుల దినోత్సవం

భూపాలపల్లి, డిసెంబర్12, (ప్రభాతవార్త

ప్రపంచ వికలాంగుల దినోత్సవంను పురస్కరించుకొని మంగళవారం సింగరేణి ఆధ్వర్యంలో పట్టణంలోని కృష్ణాకాలనీ మైదానంలో ప్రత్యేక కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమంకు డీజీఎం పర్సనల్ అజ్మీర తుకారాం అధ్యక్షత వహించగా జీఎం బళ్లారి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంకు పట్టణంలోని పలు పాఠశాలలో చదువుతున్న దివ్యాంగులకు ఆటల పోటీలు నిర్వహించారు. అనంతరం విజేతలకు బహుమతులను అందజేశారు. డివైపీఎం రాజు, స్పోర్ట్స్ సూపర్‌వైజర్ పర్స శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




## మానవ హక్కులే మహిళా హక్కులుగా పరిగణించాలి

భూపాలపల్లి, డిసెంబర్12, (ప్రభాతవార్త



మానవ హక్కులనే మహిళా హక్కులుగా పరిగణించాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి రత్నమాల అన్నారు. భూపాలపల్లి పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద మంగళవారం ఐద్వా ఆధ్వర్యంలో ధర్నా చేపట్టి అంబేద్కర్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రత్నమాల మాట్లాడుతూ అంతర్జాతీయ మానవ హక్కుల దినం నవంబర్ 25 నుండి డిసెంబర్ 12 వరకు నిర్వహించలని సదస్సులు, సెమినార్లు నిర్వహించి అంబేద్కర్‌కు వినతి పత్రాలను అందజేయటం జరుగుతుందన్నారు. దేశ వ్యాప్తంగా మహిళలు సామాజిక అణచివేతకు గురవుతున్నారని, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మహిళలను భారతమాతలుగా చెప్పుకుంటూనే మహిళల హక్కులను మనుదర్మ భావజాలంతో అణచివేస్తుందని అన్నారు. రాజ్యాంగం కల్పించిన మహిళలకు 33 శాతం రిజర్వేషన్‌లను మూలన పడవేసారని ఆరోపించారు. బీజేపీ ప్రభుత్వం ఇటీవల జరిగిన ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని మహిళ రిజర్వేషన్‌లను అమలు చేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో వంగాల లక్ష్మక్క, ప్రీతి, రజిత, శ్రీదేవి, శ్రీలత, సునిత, శారద తదితరులు పాల్గొన్నారు.

## టిఎన్‌జీవో పట్టణ కమిటీ ఎన్నిక

భూపాలపల్లి, డిసెంబర్12, (ప్రభాతవార్త



టీఎన్‌జీవో భూపాలపల్లి పట్టణ కమిటీ జిల్లా అధ్యక్షుడు బూరుగు రవి ఆధ్వర్యంలో మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పట్టణ అధ్యక్షులుగా పోలు ప్రవీణ్‌కుమార్, కార్యదర్శిగా సంగ విజయ్‌బాబు, కోశాధికారిగా వినీత్, వైస్ ప్రెసిడెంట్‌లుగా చంద్రమోహన్, సుకుమార్, జాయింట్ సెక్రటరీగా ఎం ప్రకాష్, సిహెచ్ విజయ్‌కుమార్, సుమలత, ఆర్గనైజింగ్ సెక్రటరీగా జి ప్రసాద్, ఎస్ ప్రశాంత్, పబ్లిసిటి సెక్రటరీగా మాయిన్ నవాజ్‌ఖాన్, ఈసి సభ్యులుగా ప్రవళిక, శివ ఎన్నికయ్యారు. ఈకార్యక్రమంలో టీఎన్‌జీవో కోశాధికారి దశరధరామారావు, నాయకులు వంశీకృష్ణ, వేణు, తిరుపతిరెడ్డి, మనీషారాజు, సాయిక్రిష్ణ పాల్గొన్నారు.

## ప్రజాప్రభుత్వ పరిపాలనలో అన్నివర్గాల అభ్యున్నతియే లక్ష్యం

గార్ల, డిసెంబర్12 ప్రభాతవార్త:



నియంత, నిరంకుశ, కుటుంబ పాలనకు ఓటుద్వారా గుణపాఠం చెప్పి ప్రజలు రాష్ట్రంలో ప్రజాప్రభుత్వ పాలనకు బ్రహ్మరథం పట్టారని, అందుకు అన్నివర్గాల ప్రజల అభ్యున్నతియే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య అన్నారు. ఎమ్మెల్యేగా నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన పిదప మెదటి సారిగా మండలానికి రావడంతో మండల కాంగ్రేస్‌పార్టీ, ప్రజలు పూలజల్లులతో సాదరంగా స్వాగతం పలికి గజమాలతో ఘనంగా సత్కరించారు. ఇల్లందు నియోజకవర్గంలో ప్రజలు భారిమెజార్టితో గెలుపించగా పార్టీ ఆధ్వర్యంలో ప్రధాన పురవీధుల గుండా భారి విజయోత్సవ ర్యాలిని నిర్వహించారు. ఈభారిర్యాలీలో ఎమ్మెల్యే కోరంకనకయ్య మాట్లాడుతు బిఆర్ఎస్ కుటుంబ నియంత తొమ్మిదన్నర యేండ్ల పాలనలో ప్రజలు అనేక ఇబ్బందులు, అష్టకష్టాలు అనుభవించారని, ఇకనుండి రాష్ట్రంలో ప్రజాప్రభుత్వ పాలన ఇందిరమ్మ రాజ్యంలో ప్రజలందరికి సమన్యాయం జరుగుతుందన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రేస్ పార్టి ప్రజలకిచ్చిన ఆరుగ్యారంటీ పథకాలలో అనుకున్న మాట ప్రకారం మెదటి సారిగా రెండు గ్యారంటి పథకాలను ప్రవేశపెట్టి సమగ్రంగా అమలు చేయడం జరుగుతుందన్నారు. మిగితా పథకాలను దశలవారిగా పక్కా ప్రణాళికలతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రూపుదిద్దుతున్నారని పెర్కోన్నారు. కాంగ్రేస్‌పార్టిమీద నమ్మకం పెట్టి నియోజకవర్గంలో నాకు భారి మెజార్టి ఇచ్చి గెలుపించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. నియోజవర్గంలో ప్రజలకు అందుబాటులో ఉంటు అభివృద్ధియే ధ్యేయంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో పొర్ల మండల అధ్యక్షులు ధనియాకుల రామారావు, జడ్పిటిసి జాటోత్ ఝాన్సిలక్ష్మి, సొసైటి అధ్యక్షులు వడ్లమూడి దుర్గాప్రసాద్, మేజర్ పంచాయితీ సర్పంచ్ అజ్మీర బన్సిలాల్, మాజిఎంపిపి, ముల్కనూరు ఎంపటిసి మాళోత్ వెంకట్‌లాల్, ఎంపిటిసీలు పసుపులేటి సుజాత రామారావు, బట్టు నాగరాజు, నాయకులు గుండా వెంకటరెడ్డి, శీలంశెట్టి ప్రవీణ్‌కుమార్, బాదావత్‌రవి, హాథీరాంనాయక్, గుగులోత్ శ్రీనివాస్, భూక్య నాగేశ్వరావు, మన్నేపల్లి సైదయ్య, హరికిషన్, వేషమల్ల రాజశేఖర్, జాటోత్ రమేష్, యాకూబ్‌పాషా, నాగరాజు, సిపిఐ రాష్ట్రసమితి సభ్యులు వైస్ఎంపిపి కట్టెబోయిన శ్రీనివాస్, తదితరులున్నారు.

# పేదలపై జిల్లా అధికారుల కక్షసాధింపు చర్యలు ఆపాలి

### -పేదల గుడిసెలను కూల్చడంపై

### ఎమ్మెల్యే జోక్యం చేసుకోవాలి

మహబూబాబాద్ నెహ్రూసెంటర్,డిసెంబర్12,ప్రభాతవార్త

మహబూబాబాద్ జిల్లాకేంద్రంలో నిరుపేదలు వేసుకున్న గుడిసెలను కూల్చి వారిపై జిల్లా అధికారులు చేస్తున్న కక్ష్యసాదింపు చర్యలను వెంటనే ఆపాలని సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మంగళవారం మున్సిపాలిటి పరిధిలోని కురవిగేట్ సమీపంలో సర్వే నెంబర్ 255/1 ప్రభుత్వ భూమిలో పేదలు వేసుకున్న గుడిసెలను రెవెన్యూ, మున్సిపల్, పోలీస్



అధికారులు జెసిబి, డోజర్లతో పేదల గుడిసెలను కూల్చగా గుడిసెవాసులకు అధికారులు కొంత వాగ్వివాదం చోటుచేసుకుంది. సిపిఎం పట్టణ కార్యదర్శి బానోత్ సీతారాంనాయక్, నాయకులు బానోత్ వెంకన్న,బూర్గుల లక్ష్మణ్, రమేష్‌లను అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని భూఆక్రమణదారులు కొంతమంది ప్రభుత్వ భూమిని ప్లాట్లు చేసి విక్రయిస్తేంటే సిపిఎం ఆధ్వర్యంలో భూపోరాటాలు నిర్వహించగా సుమారు రెండువేల మంది గుడిసెలు వేసుకొని జీవిస్తున్నారన్నారు. గత ప్రభుత్వంలో కొంతమంది అధికారపార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు 17సార్లు గుడిసెలను తొలగించి నాయకులపై, మహిళలపై అక్రమ కేసులు పెట్టించి జైలుకు పంపించారన్నారు. అట్టిభూమిని కబ్జాచేసి విక్రయించాలని చూస్తున్నారని మండిపడ్డారు. జిల్లా అధికారులు, పోలీసుల చర్యలను సిపిఎం పార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ఎన్ని కుట్రలు పన్నినా, కేసులు పెట్టిన మా భూపోరాటం ఆగదని భూమి దక్కేవరకు పోరాటం సాగుతుందన్నారు.

## యాసంగి పంటలను రైతుబంధు పోర్టల్‌లో నమోదు చేయాలి



మహబూబాబాద్,డిసెంబర్12,ప్రభాతవార్త

మహబూబాబాద్ జిల్లాలోని రైతులు యాసంగిలో సాగుచేస్తున్న ప్రతి పంటను రైతుబంధు పోర్టల్‌లో నమోదు చేయాలని జిల్లా వ్యవసాయ అధికారి ఎం.లక్ష్మినారాయణ వ్యవసాయ విస్తరణ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కార్యాలయంలో వ్యవసాయశాఖ ద్వారా అమలవుతున్న వివిధ పథకాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుబంధు, రైతుభీమా వివరాలను వ్యవసాయ అధికారులతో తెలుసుకొని పెండింగ్‌లో ఉన్న రైతుభీమా క్లైమ్‌లను, చనిపోయిన రైతుల వివరాలను పోర్టల్‌లో నమోదు చేయాలన్నారు. అర్హత ఉండి చనిపోయిన రైతులకు లబ్ధిచేకూర్చాలన్నారు. రైతులతో ఈకెవైసి చేయించాలని లేనిచో పిఎం కిసాన్ ద్వారా వారికి లబ్ధిజరుగదన్నారు. అన్నిమండలాల వ్యవసాయ, విస్తరణ అధికారులు రైతులకు అందుబాటులో ఉండాలని తెలిపారు. ఈ సమీక్షలో మరిపెడ డివిజన్ ఏడిఎ శోభన్‌బాబు, ఎడిఎ టెక్నికల్ రాజనరేందర్, ఎవో స్వామి, సారయ్య, అన్నిమండలాల ఎవోలు, ఎఈవోలు పాల్గొన్నారు.

## వెనుకబడిన పిల్లలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి



కురవి,డిసెంబర్12,ప్రభాతవార్త

విద్యలో వెనుకబడిన పిల్లలపై ప్రత్యేక దృష్టిసారించాలని మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి పి.రామారావు అన్నారు. మంగళవారం కురవి జెడ్‌పిహెచ్ పాఠశాలలో మహబూబాబాద్,కురవి,సీరోలు మూడు మండలాల ఎపి లెవల్ తెలుగు కాంప్లెక్స్ సమావేశం కాంప్లెక్స్ హెచ్.ఎం ఎం.డి వహిద అధ్యక్షన జరిగింది. ఈ సమావేశానికి ఆయన హాజరై మాట్లాడుతూ విద్యలో వెనుకబడిన పిల్లలకు భాషమీద పట్టుసాదిస్తేనే భాషేతర విషయాలు నెర్చుకునేందుకు వీలవుతుందని అన్నారు. కరోనా కాలంలో విద్యార్థులు నష్టపోయిన జ్ఞానాన్ని తిరిగి పొందడానికి ఉన్నతి కార్యక్రమం ద్వారా ప్రతి పాఠశాలలో చదవడం, రాయడం అనే అభ్యాసాలను విధిగా పిల్లలతో చేయించి విద్యలో వారిని రాణించేలా తయారుచేసే బాద్యత ప్రతి ఉపాధ్యాయునిపై ఉందన్నారు. బోధనావిధానాన్ని సోపానక్రమంలో బోధించి ఆశించిన సపామర్థ్యాలలో అభ్యసన ఫలితాలు సాదించేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎం.ఎన్.వోలు బాలాజీ, లచ్చిరామ్, డిఆర్‌జిలు ప్రసాద్, హరీష్‌గౌడ్, తెలుగు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

కురవి,డిసెంబర్12,ప్రభాతవార్త



ఇటీవల మిర్చితోటలల్లో వస్తున్న వైరస్‌తో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ప్రభుత్వం వారిని ఆదుకోవాలని సిపిఎం మండలపార్టీ నాయకులు కట్ల కృష్టయ్య కోరారు. మంగళవారం మండలంలోని మొగిలిచర్ల, జగ్యతండాలో వైరస్ సోకి పనికిరాకుండా పోయిన మిర్చితోటను గ్రామకమిటీ నాయకులు గంధసిరి జ్యోతిబస్‌తో కలసి పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ రైతులు ఎంతోకష్టపడి అప్పులు తెచ్చి మిర్చిపంట సాగుచేయగా పంటచెతికొచ్చే సమయంలో వైరస్‌తో మిర్చితోట పూర్తిగా వాయిపోతుందన్నారు. దీనిపై ప్రభుత్వం వెంటనే స్పందించి క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి ఎకరానికి రూ.10లక్షల చొప్పున నష్టపరిహారం అందించాలని అన్నారు. వారివెంట రైతులు ఉన్నారు.

## మానుకోట ప్రజల తలరాతను మార్చడం మురళినాయక్‌కే సాధ్యం



మహబూబాబాద్,డిసెంబర్12,ప్రభాతవార్త

మహబూబాబాద్ ప్రజల తలరాతను మార్చి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించడం కాంగ్రెస్ ఎమ్మెల్యే మురళినాయక్‌కే సాధ్యమని కాంగ్రెస్ నాయకులు భూక్య వీరన్ననాయక్ అన్నారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ నుండి భారీ మెజార్టీతో గెలిచిన ఎమ్మెల్యే మురళినాయక్‌ను మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వీరన్ననాయక్ మాట్లాడుతూ ఎమ్మెల్యే మురళినాయక్ వైద్యవృత్తిలో ఎంతో పేరుప్రఖ్యాతలు తెచ్చుకున్న నాయకుడని అదేవిధంగా మహబూబాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా మచ్చలేని నాయకునిగా పేరు తెచ్చుకుంటారని ఆకాంక్షించారు. గత ప్రభుత్వంలో తీవ్ర అణిచివేతకు గురయ్యామని ప్రస్తుత కాంగ్రెస్ పార్టీలో అందరికి సమాన గౌరవం లభిస్తుందన్నారు. బడుగు బలహీన వర్గాలకు కాంగ్రెస్ పార్టీ పెద్దపీట వేస్తుందన్నారు. మాజీ ఎమ్మెల్యే గతంలో అనేక ప్రభుత్వ పథకాలను తన వర్గం వారికే ఇచ్చుకున్నారని ఆరోపించారు. ఇప్పుడు మన కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎమ్మెల్యే ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూస్తారన్నారు. ప్రభుత్వం ఏర్పడి రెండు రోజుల్లోనే రెండు గ్యారెంటిలను అమలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన ప్రతి ఒక్క హామిని తప్పకుండా అమలు చేస్తారని ధీమా వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ ఫలాలు అందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో వీరేందర్, హోమ్‌కి, వీరు, చిరంజీవి, సుధాకర్, వీరన్న, వెంకన్న, శ్రీను, మురళి, రవి తదితరులు పాల్గొన్నారు.



## మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## డోర్నకల్ నియోజకవర్గ ప్రజలే నా దేవుళ్ళు



మరిపెడ,డిసెంబర్12,ప్రభాతవార్త

ఇటీవల జరిగిన ఎన్నికల్లో అత్యధిక భారీ మెజార్టీతో గెలిపించిన డోర్నకల్ నియోజకవర్గ ప్రజలు నా దేవుళ్ళని వారికి సేవ చేయడం నా అదృష్టంగా బావిస్తున్నానని డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ జాటోతు రామచంద్రునాయక్ అన్నారు. మంగళవారం మున్సిపాలిటి కేంద్రంలో నియోజకవర్గంలోని ఏడు మండలాల వివిధ శాఖల అధికారులు ఎమ్మెల్యే రామచంద్రునాయక్‌ను ఘనంగా శాలువాలు, బోకేలు, గజమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డోర్నకల్ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ పేదలకు సేవ చేస్తానని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో నిరంకుశ పాలనకు ప్రజలు చరమగీతం పాడారన్నారు. కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో ప్రజలకు సుపరిపాలన వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పూర్ణాహుతి పూజలో పాల్గొన్న ఎమ్మెల్యేదంపతులు



మహబూబాబాద్,డిసెంబర్12,ప్రభాతవార్త

లోక కళ్యాణం కోసం కార్తీకమాసంలో నిర్వహించే పూర్ణాహుతి కార్యక్రమంలో మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళినాయక్‌ఉమ దంపతులు పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమంలో నిర్వహించారు. దిపావళి అమావాస్య నుండి కార్తీక మాసం అమావాస్య వరకు పట్టణంలోని హనుమాన్ టెంపుల్‌లో ప్రతి రోజు నిర్వహించే హోమంలో భాగంగా మంగళవారం రుద్రహోమం నిర్వహించారు. ఈ హోమంలో ఎమ్మెల్యే దంపతులు పాల్గొనగా ఆలయ ప్రధానఅర్చకులు సందీప్‌శాస్త్రీ పూర్ణకుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఓం నారాయణ, మదన్‌లోయ, వార్డుకౌన్సిలర్ గోగుల రాజుఅనురాధ, మురళికృష్ణ, సూర్యప్రకాష్, వెంకటేశ్వర్లు, శ్రీరంగం నాగరాజు, సూర్యప్రకాష్, పర్కాల రవీందర్, ఓబులిశెట్టి రామకృష్ణ, వీరన్న, గరిపల్లి శశాంక్, ప్రియాంక, శిరీష, అనిత, వాణి, శ్వేత తదితరులు పాల్గొన్నారు.

## ఆనకట్ట మర్మత్తులను వెంటనే చేపట్టాలి

మరిపెడ,డిసెంబర్12,ప్రభాతవార్త

డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రునాయక్ పాలేరు వాగుపై ఆనకట్ట నిర్మింపజేసి వెంటనే సమస్య తీరుస్తానని ఎన్నికల ప్రచారంలో మాట ఇచ్చారు. మరిపెడ మండలంలోని తానంచెర్ల గ్రామం వద్ద పాలేరువాగు ఆనకట్ట గత 10రోజుల క్రితం కురిసిన భారీ వర్షానికి ఆనకట్ట తెగిపోగా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మంగళవారం ఆనకట్టను పరిశీలించి వెంటనే అధికారులతో మాట్లాడి మరామత్తు పనులను చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తెవాలని ఆదేశించారు. ఎమ్మెల్యే వెంట మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు పెండ్లి రఘువీరారెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామ ప్రజలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే యశస్విని,ఝాన్సీరెడ్డిని కలిసిన నాయకులు

*తొర్రూరు,డిసెంబర్ 12,ప్రభాతవార్త*

ఇటీవల నూతనంగా ఎన్నికైన పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి,కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డిలను 1984-85 సంవత్సరానికి చెందిన 10వ తరగతి మిత్రులు సుమారు 200 మంది మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి బోకే అందజేసి,శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.వారితో పాటు తరుణ్ డివిజన్ ఐఎన్టియుసి-327 యూనియన్ సెక్రటరీ వీరసోములు,సికిందర్ రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రెటరీ నాగరాజు రవికుమార్‌లు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాలకుర్తి ఎమ్మెల్యేగా యశస్విని రెడ్డి గెలుపు కృషి చేశామని,పాలకుర్తి నియోజకవర్గంలో ఓటమి ఎరగని నేతకు చుక్కలు చూపించి చిత్తుచిత్తుగా ఓడించి భారీ మెజార్టీతో గెలిచి 40 ఏళ్ల చరిత్ర తిరగరాసిన



ఘనత యశస్విని ఝాన్సీ రెడ్డికే దక్కిందన్నారు.ఏళ్ల నుంచి ఎర్రబెల్లి నయ వంచనకు గురవుతున్న ప్రజలకు అండగా నిలిచేందుకు,యువతకు చైతన్యవంతంచేసే దిశగా పని చేసి చూపుతారన్నారు.పదవి లేనప్పుడే ప్రజలకు సేవ చేసే తత్వం ఝాన్సీ రాజేందర్ రెడ్డి వంశంలోనే ఉందని ఆయన అన్నారు.వీరిపై పాలకుర్తి ప్రజలు చూపించిన అభిమానం వెలకట్టలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెదగాని సోమయ్య, చిట్యాల వెంకన్న,నల్లపు హరీష్, వేణు, చారి, కుశలవ్ రెడ్డి,నాగేంద్ర చారి, అక్బర్,కిషన్,సతీష్,సైదులు,ఎల్లస్వామి,మధు,లింగారెడ్డిలు తదితరులు పాల్గొన్నారు.

తొర్రూరు వార్త

## అసంపూర్తి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

*తొర్రూరు,డిసెంబర్ 12,ప్రభాతవార్త*



కస్తూర్బా పాఠశాలలో అసంపూర్తి పనులు సకాలంలో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఈఈ నరేందర్ రెడ్డి,డీఈ అరుణ్ కుమార్‌లు తెలిపారు.మంగళవారం డివిజన్ కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలో కొనసాగుతున్న పలు రకాల సివిల్ పనులను జీఈసీఓ విజయ కుమారితో కలిసి ఇంజనీరింగ్ అధికారలు పర్యవేక్షించారు.పనుల తీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.బాలికలకు అసౌకర్యం కలగకుండా సకాలంలో పనులు పూర్తి చేయాలని సూచించారు.అనంతరం వారు మాట్లాడుతూ నిరుపేద విద్యార్థుల సౌకర్యార్థం ప్రారంభించిన కస్తూర్బా పాఠశాలల్లో విద్యార్థులకు అసౌకర్యం కలగకుండా పలు రకాల సుదపాయాలు కల్పిస్తున్నట్లు తెలిపారు.పాఠశాల అధికారుల సూచనల మేరకు సమస్యలు గుర్తించి తగు పనులు సకాలంలో పూర్తి చేస్తున్నట్లు తెలిపారు.కస్తూర్బా పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించడంతో పాటు వృత్తి విద్యలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు.యోగా,క్రీడా శిక్షణతో పాటు కరాటే వంటి ఆత్మరక్షణ విద్యలు నేర్పిస్తున్న ట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి బి.శైలజ,ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యా సామార్థ్యాల పెంపునకు కృషిచేయాలి : డిఈఓ రామరావు

*నెల్లికుదురు,డిసెంబర్ 12, ప్రభాతవార్త*



ఉపాధ్యాయులు విద్యార్థుల విద్యా సామార్థ్యాల పంపుకై నిరంతర కృషి చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు సూచించారు. మంగళవారం మండల కేంద్రంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న స్కూల్ కాంప్లెక్సు,ఎఫ్ఎల్ఎన్ శిక్షణా, నెల్లికుదురు, ఇనుగుర్తి, కేసముద్రం మండలాల జీవశాస్త్ర ఉపాధ్యాయులు ఉన్నతి శిక్షణ కార్యక్రమాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఉపాధ్యాయులు విద్యార్థుల్లో దాగి ఉన్న విషయ,బాష నైపుణ్యాలను పెంచడానికి కృషిచేసె దిశలో భోదన సాగించాలన్నారు. నైపుణ్యాలతో కూడిన విద్యాభోదన విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్‌ను అందిస్తుందన్నారు.ఉపాధ్యాయుల కృషితో రాబోవు 10వ తరగతి పరీక్షల్లో మహబాద్ జిల్లాను ప్రథమ స్థాయిలో తెచ్చేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కోర్సు డైరెక్టర్ జీవన్‌కుమార్,రిసోర్సు సర్సన్ రవి, కుమార్,సిఆర్‌పి వీరస్వామి,శ్రీనివాస్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## స్మశాన వాటికలో తలుపులు,కిటికిలు ధ్వంసం

*ఇనుగుర్తి,డిసెంబర్ 12, ప్రభాతవార్త*

మండలంలోని మిత్యా తండా గ్రామంలో నిర్మించిన స్మశాన వాటికకు సంబందించిన తలుపులు,కిటికిలను గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేసినట్లు సర్పంచ్ బానోతు నరేష్ నాయక్,గ్రామ కార్యదర్శి లలిత సంయుక్త ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... గతంలో నర్సరీ చుట్టు ఉన్న పెన్సింగ్‌న ఉ దొంగిలించారని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశామని,ప్రస్తుతం తలుపులు,కిటికీల దొంగతనంపై పోలీస్ సేషన్లో పిర్యాదు చేస్తున్నామని,కారుకులను గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



## ఎమ్మెల్యే మురళినాయక్‌ను కల్సిన నాయకులు

*ఇనుగుర్తి,డిసెంబర్ 12, ప్రభాతవార్త*



ఇటీవల నూతనంగా ఎన్నికైన మహబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళినాయక్‌ను మండల కాంగ్రేస్ పార్టీ అధ్యక్షులు కూరెల్లీ సతీష్,మండలంలోని కోమిటిపల్లి గ్రామపార్టీ అధ్యక్షులు రావుల మల్లేషంలు మంగళవారం మర్యాధ పూర్వకంగా కలుసుకుని పుష్పగుచ్చాన్ని అందచేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ చిరగాని సారయ్య,మల్లం యాకయ్య,గోసుల యాకయ్య,నిమ్మల వెంకన్న,చిరగోని రవీందర్,పోనుగోటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## నఖిలి విత్తనాలు విక్రయిస్తే చర్యలు తప్పవు

*నర్సింహులపేట,డిసెంబర్ 1, ప్రభాతవార్త*



యాసంగి పంట కాలంలో విత్తన డీలర్లు రైతులకు నఖిలి విత్తనాలు విక్రయిస్తే చర్యలు తప్పవని మండల వ్యవసాయ అధికారి రామకృష్ణ అన్నారు.మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేధికలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.....విత్తన డీలర్లు రైతులకు విత్తనాలు,ఎరువులు,పురుగు మందులు విక్రయించేటప్పుడు తప్పని సరిగ్గా రశీదులు ఇవ్వాలని సూచించారు.

## నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దటమే లక్ష్యం : ఎమ్మెల్యే

*నర్సింహులపేట,డిసెంబర్ 1, ప్రభాతవార్త*



డోర్నకల్ నియోజకవర్గాన్ని అందర్శవంతంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రు నాయక్‌అన్నారు. మంగళవారం మండలంలోని పెద్దనాగారం స్టేజీ వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ....తనపై ఎంతో నమ్మకంతో డోర్నకల్ నియోజకవర్గ ప్రజలు బారీ మెజారీటితో గెలిపించారని,వారి నమ్మకాన్ని వమ్ము కాకుండా నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టిపెడ్తామన్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజాసేవ చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో పెద్దనాగరం స్టేజీ సర్పంచ్ బొబ్బ సోమిరెడ్డి, కాంగ్రేస్ పార్టీ నాయకులు అశోక్‌రెడ్డి, వెంకన్న, సోమలింగం,సీతారాం తదితరులు పాల్గొన్నారు.

## తపాలశాఖ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

*గార్ల, డిసెంబర్12 ప్రభాతవార్త:*

పోస్టల్ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని తపాలశాఖ ఉద్యోగుల సంఘం నాయకులు చంద్రశేఖర్, ప్రవీణ్ కేంద్రప్రభుత్వాన్ని కోరారు. నేషనల్ యూనియన్ ఆఫ్ గ్రామీణ బ్యాంకు సేవక్స్, ఆల్‌ఇండియా గ్రామీణ డాక్ సేవక్స్ యూనియన్ ఇచ్చిన పిలుపు మేరకు మంగళవారం స్థానిక పోస్టల్ కార్యాలయం ఆవరణంలో తపాల ఉద్యోగలు నిరవధిక సమ్మె చేపట్టారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతు పోస్టల్ ఉద్యోగుల పనివేళలు 8గంటలగా నిర్ణయించాలని, టిఆర్సి ఏ రేషనల్ ఫిక్సేషన్ సహా కమలేష్‌చంద్ర కమిటి సిఫారస్‌లను వెంటనే అమలు చేయాలన్నారు. రెగ్యూలర్ ఉద్యోగులకు ఇచ్చే వేయిటేజ్, ఇంక్రిమెంట్సు సీనియర్ ఉద్యోగులకు ఇవ్వాలని, గ్రూప్ ఇన్సూరేన్స్ కవరేజ్ 5లక్షలకు పెంచాలని, డిపార్టుమెంటు సిబ్బందితో సమానంగా జిడిఎస్ లకు గ్రాట్యూవిటి పెంచాలని, పేయిడ్‌లీవ్స్ 180రోజలకు దాచుకొని నగదుగా మార్చుకొనే సౌకర్యం కల్పించాలని కోరారు. జీడిఎస్ కుటుంబ సభ్యులకు వైద్యసౌకర్యం కల్పించాలని, ఐసిటి డివైజ్‌లను ఉపసంహరించి ల్యాప్‌టాప్‌లు, ప్రింటర్స్, బ్రాడ్‌బాండ్ నెట్‌వర్క్‌లు బ్రాంచి పోస్టాఫీసులకు కల్పించాలన్నారు. 12, 24, 36, సంవత్సరాలు పూర్తిచేసిన వారికి ఆర్థిక ఉన్నతి కల్పించాలని కోరారు. ప్రభుత్వం సానుకూలంగా స్పందించి సమస్యలను పరిష్కరించాలని లేనియెడలా నిరవధిక సమ్మెను మరింత ఉధృతం చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో తపాల ఉద్యోగులు అరుణ్‌కుమార్, జమీల, సురేష్, నవీన్, బాలరాజు, మణికంఠ, ప్రకాష్, మహేష్, రేణుక, అనూష, కవిత, వేణు, ముజేష్, రమేష్, తదితరులున్నారు.



# కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

**కేసముద్రం, డిసెంబర్ 12, ప్రభాతవార్త**

గ్రామీణ తపాలా ఉద్యోగులను కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని జిడిఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ వరంగల్ డివిజన్ మాజీ అధ్యక్షుడు బొబ్బ శ్రీనివాసరెడ్డి డిమాండ్ చేసారు. గ్రామీణ తపాల ఉద్యోగుల దేశవ్యాప్త సమ్మెలో భాగంగా మంగళవారం కేసముద్రం మండల కేంద్రంలోని తపాలా కార్యాలయం వద్ద బిపిఎంలు, ఎబిపిఎంలు విధులు బహిష్కరించి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్దేశించిన పనిగంటలకు మించి పనులు చేయించుకుంటూ శ్రమదోపిడికి పాల్పడుతున్నారని ఆరోపించారు. ఎనిమిది గంటల విధి నిర్వహణతో పాటు పెన్షన్‌తో సహా అన్ని ప్రయోజనాలను కల్పించాలన్నారు. కమలేష్‌చంద్ర కమిటి సానుకూల సిఫారసులను వెంటనే అమలు చేయాలని, డిపార్ట్‌మెంట్ ఉద్యోగులతో సమానంగా గ్రాట్యుటీ, జీవితబీమా అందుబాటులోకి తేవాలన్నారు. బిపిఎంలు చేసే



ప్రతి పనిని వర్క్‌లోడ్‌లోకి తీసుకోవాలని డిమాండ్ చేసారు. టార్గెట్ల పేరుతో జిడిఎస్ ఉద్యోగులకు వేధింపులకు గురి చేయవద్దన్నారు. గ్రామీణ తపాల ఉద్యోగులు కొనసాగిస్తున్న నిరవధిక సమ్మెకు ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో పింగిలి లక్ష్మయ్య, చందా గోపి, వెంకటరమణ, మాధవి, మల్లయ్య, శ్రీనివాసాచార్యులు, రజిత, యూసఫ్, సుమన్, సుధాకర్, రవికాంత్, కమల్, జనార్ధన్, సమీర్‌బాషా, తరుణ్, వెంకటేశ్వర్లు, సలీంబాషా, రాజేష్, బాలు, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# శివాలయంలో ముగిసిన కార్తీకమాస ఉత్సవాలు



**గూడూరు, డిసెంబర్ 12, ప్రభాతవార్త**

గూడూరులోని కాకతీయుల కాలం నాటి పురాతన శివాలయంలో నిర్వహిస్తున్న కార్తీక మాసోత్సవాలు మంగళవారం నాటితో ముగిసాయి. ఈ సంవత్సరం పవిత్ర కార్తీకమాసా రంభం నుండి శివాలయంలో నిత్యం ప్రత్యేక పూజా కార్యక్రమాలు, అభిషేకాలు నిర్వహిస్తూ వస్తున్నారు. ఈ నెలంతా శివాలయంలో భక్తుల రద్దీ కూడా కొనసాగింది. విగ్రహాల రూపంలో ఉన్న శివపార్వతులను దర్శించుకొని మరో గర్భగుడిలో ఉన్న శివలింగానికి అభిషేకాలు నిర్వహించేవారు. ఆలయంలో నిత్యం మూడు రకాల హారుతుల సమర్పణతో పాటు సాయంత్రం వేళ ఆలయ ప్రాంగణంలోని ధ్వజ స్థంభానికి ఆకాశదీపావిష్కరణ కొనసాగించారు. కార్తీకమాస ముగింపు సందర్భంగా మంగళవారం సాయంత్రం చివరిసారి భక్తులు ఆకాశదీ పావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. కార్తీకమాస ప్రారంభం సందర్భంగా పట్టణ సమీపంలోని పాకాలవాగులో భక్తులు కార్తీకస్నానాలు ఆచరించి దీపాలు వెలిగించగా ఆలయ అర్చకుడు గంగా హారతి పట్టి కార్తీక మాసోత్సవాలను ప్రారంభించారు. కాగా మాస ముగింపును పురస్కరించుకొని ఈనెల 13న తెల్లవారుజామున కూడా భక్తులు పాకాల వాగులో స్నానాలు చేసి సైకత లింగాన్ని ఏర్పాటు చేసి పూజలు నిర్వహించనున్నట్లు భక్తులు తెలిపారు.

# విధులు బహిష్కరించిన తపాలా ఉద్యోగులు

**గూడూరు, డిసెంబర్ 12, ప్రభాతవార్త**

తమ డిమాండ్ల పరిష్కారం కోరుతూ చేపట్టిన సమ్మెలో భాగంగా మండలంలోని తపాలశాఖకు చెందిన జిడిఎస్ ఉద్యోగులు మంగళవారం విధులు బహిష్కరించి మండల కేంద్రంలోని సబ్‌పోస్టాఫీస్ వద్ద ఆందోళన చేపట్టారు. తమ డిమాండ్లతో కూడిన ప్లకార్డులు ప్రదర్శిస్తూ నినాదాలు చేసారు. ఈ సందర్భంగా జిడిఎస్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రతినిధులు మాట్లడుతూ తమ నిరవధిక సమ్మెలో భాగంగా మంగళవారం నుండి విధులు బహిష్కరించి నిరసన వ్యక్తం చేస్తున్నామని తెలిపారు. జిడిఎస్ ఉద్యోగులకు సివిల్ సర్వెంట్ హోదా కల్పించాలని, ఇంక్రిమెంటు సౌకర్యంతో పాటు



జీవితబీమా, కుటుంబ సభ్యులకు ఆరోగ్యబీమా కల్పించాలనే అంశాలతో పాటు ఉన్న పలు డిమాండ్ల పరిష్కారం జరిగేవరకు తమ సమ్మె కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిడిఎస్ ఉద్యోగులు బి వెంకటేశ్వర్లు, ఆర్ ఉప్పలయ్య, సిహెచ్ సూరయ్య, సిహెచ్ వెంకన్న, కెవి రమణ, పి కార్తిక్, ఎస్ మహేష్, శరత్‌బాబు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# తుడుందెబ్బ రాష్ట్ర కమిటీ సమావేశ స్థలం మార్పు

**కొత్తగూడ డిసెంబర్ 12 ప్రభాతవార్త**

డిసెంబర్ 14 న తుడుందెబ్బ రాష్ట్ర కమిటీ సమావేశం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఉదయం 10.30 గంటలకు జరగాల్సి ఉండగా రాష్ట్ర అధ్యక్షులు బుర్స పోచయ్య ఆదేశాల మేరకు ఆ సమావేశాన్ని అనివార్య కారణాల హన్మకొండలోని హరిత హోటల్‌లో ఏర్పాటు చేసినట్లు తుడుందెబ్బ రాష్ట్ర సాంస్కృతిక కార్యదర్శి ఆగబోయిన రవి తెలిపారు. ఈ సమావేశానికి రాష్ట్ర కమిటీ బాధ్యులు, వివిధ జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు, అనుబంధ సంఘాల ఎస్ఎయూ, ఎటిఎఫ్, ఎంఎంఎస్ రాష్ట్ర కమిటీ బాధ్యులు గమనించి హాజరు అయ్యి విజయవంతం చేయాలని రవి పిలుపునిచ్చారు. ఈ



కార్యక్రమంలో నర్సింగారావు, జంపయ్య, రవి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# గూడూరు వార్త

గూడూరు, కొత్తగూడ, గంగారం, కేసముద్రం

## మంత్రి సీతక్కను కలిసిన ఎంపిపి



**గంగారం, డిసెంబర్ 12, ప్రభాతవార్త**

రాష్ట్ర పంచాయతీరాజ్, స్త్రీశిశుసంక్షేమశాఖ మంత్రి డాక్టర్ ధనసరి సీతక్కను గంగారం ఎంపిపి సువర్ణపాక సరోజనజగ్గారావు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా మంత్రికి ఆమె చిత్రపటాన్ని, పుష్పగుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈమేరకు మంగళవారం హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో ఎంపిపితో పాటు పలువురు మంత్రిని కలిసి మాట్లాడారు. మంత్రిని కలిసిన వారిలో ఎంపిపితో పాటు కాంగ్రెస్‌పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పెనుక పురుషోత్తం, ఎటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సువర్ణపాక జగ్గారావు, ఆదివాసీ ఉద్యోగుల సంఘం నాయకులు ధనసరి కృష్ణమూర్తి, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు సువర్ణపాక దీపక్‌లు ఉన్నారు.

## నిరవధిక సమ్మెను



## జయప్రదం చేయాలి

**గంగారం, డిసెంబర్ 12, ప్రభాతవార్త**

గ్రామీణ తపాల ఉద్యోగుల నిరవధిక సమ్మెలో జిడిఎస్ ఉద్యోగులందరు స్వచ్ఛందంగా పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని జిడిఎస్ ఉద్యోగుల సంఘం ప్రతినిధి దుర్గం శిరీష్ విజ్ఞప్తి చేసారు. గంగారం మండలంలో తపాల ఉద్యోగుల సమ్మెను మంగళవారం ఆయన ప్రారంభించారు. తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఎస్‌పిఎంకు అందజేసారు. ఈ సందర్భంగా శిరీష్ మాట్లాడుతూ కేంద్ర జెఎసి పిలుపులో భాగంగా నిరవధిక సమ్మె కొనసాగిస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ తపాలా ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి ప్రభుత్వ పరంగా సానుకూల ధోరణి వచ్చేంతవరకు సమ్మెను విరమించబోమన్నారు. తపాలశాఖలో ఉన్న ఇతర అధికారులు, ఉద్యోగులు కూడా తమ సమ్మెకు సంఘీభావం తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ ప్రతినిధులు కాట లక్ష్మీనారాయణ, లాడెల్ల రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు కొత్తగూడ మండలసభ

**కొత్తగూడ డిసెంబర్ 12 ప్రభాతవార్త**

ఈనెల 13న కొత్తగూడ మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో వెంకటేశ్వర్లు తెలిపారు. వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు అందజరు హాజరుకావాలని పిలుపునిచ్చారు.

# అర్హులందరికి ప్రభుత్వ పథకాలు అందుతాయి

**- ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి**

ప్రభాతవార్త- సుబేదారి:

అర్హులందరికి ప్రభుత్వ పథకాలు అందుతాయని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం హనుమకొండ అంబేద్కర్ భవన్‌లో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని పలు డివిజన్లకు చెందిన కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్‌రెడ్డి, ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ నియోజకవర్గ లబ్ధిదారులకు రాజకీయాలకు అతీతంగా ప్రభుత్వ పథకాలు అందుతాయని అన్నారు. ప్రభుత్వ పథకాల కోసం ఎవరూ కూడా మధ్యదళారులను, ఎవరిని కూడా ఆశ్రయించవద్దని అన్నారు. అలా ఎవరినైనా ఆశ్రయించి ప్రభుత్వ పథకాల కోసం డబ్బులు ఇచ్చినట్లు తెలిస్తే వారికి ప్రభుత్వ పథకాలు అందవని పేర్కొన్నారు. ప్రభుత్వ



పథకాల కోసం ఎవరైనా డబ్బులు అడిగితే లబ్ధిదారులు తమకు గానీ అధికారులకు గానీ తెలియజేయాలన్నారు. జిల్లా అధికార యంత్రాంగంతో కలిసి రాబోయే రోజుల్లో జిల్లాను హైదరాబాద్‌కు ధీటుగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలతో ముందుకు వెళ్తామన్నారు. ఇందుకు అందరి సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ సందర్భంగా కలెక్టర్ సిక్తాపట్నాయక్ మాట్లా డుతూ వరంగల్ పశ్చిమ నియోజక వర్గానికి సంబంధించిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డితో చర్చించడం జరిగిందన్నారు. ఇటీవల వరకు ఎన్నికల కోడ్ ఉండడంతో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ లబ్ధిదారులకు అంద లేదని, ఎన్నికల కోడ్ ముగియడంతో చెక్కుల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. అందులో భాగంగానే కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కు లను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్య క్రమంలో



హనుమకొండ, కాజీపేట మండ లాల తహసీల్దార్లు విజయ్‌కుమార్, బావ్‌సింగ్, కార్పొరేటర్లు, పోతుల శ్రీమన్నారాయణ, శ్రీమాన్ తోట వెంకటేశ్వర్లు, జక్కుల రవీందర్ యాదవ్, విజయశ్రీ, రజాలి పాల్గొన్నారు.

# చట్టపరమైన చర్యలు తీసుకోండి

**- ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేసిన వారిని కఠినంగా శిక్షించాలి**

**- వరంగల్ పోలీస్ కమీషనర్‌ని కలిసిన మాజీ ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్**

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:

ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేసిన వారిని కఠినంగా శిక్షించాలని, చట్టపరమైన చర్యలు తీసు కోవాలని మాజీ ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ భాస్కర్, వరంగల్ పోలీస్ కమీషనర్‌ని కోరారు. వరంగల్ పోలీస్ కమీషనరేట్ కార్యాలయంలో మంగళవారం ఆయన పార్టీ శ్రేణులతో వెళ్లి సిపిని అంబర్ కిషోర్‌ఝూను కలిశారు. ఈ సందర్భంగా ఆయన సీపీతో మాట్లాడుతూ వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం శిలాఫలకాన్ని ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి అనుచరులు ధ్వంసం చేయడం పట్ల చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తరువాత మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ గత ప్రభుత్వంలో ప్రతి నియోజకవర్గంలో ప్రజల సౌక ర్యార్థం పరిపాలన సౌలభ్యం దృష్ట్యా నియోజక వర్గ కేంద్రంలో శాసన సభ్యులకు అధికారికంగా క్యాంపు కార్యాలయాలకు నిర్మించారని వివ రించారు. ఆ క్రమంలో వరంగల్ పశ్చిమ



నియోజక వర్గ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని నిర్మించా రని తెలిపారు. నాడు మాజీ పురపాలక శాఖ మంత్రి కేటిఆర్ చేతుల మీదుగా ప్రారంభం సందర్భంగా వేసిన శిలాఫలకాన్ని మొన్న జరిగిన ఎన్నికల్లో గెలుపొందిన ఎమ్మెల్యే అభ్యర్థి నాయిని రాజేందర్‌రెడ్డి అనుచరులు దౌర్జన్యంగా ధ్వంసం చేయడం చట్టరీత్యా రాజ్యాంగ విరుద్ధమని వివ రించారు. కావున తెలంగాణ ప్రభుత్వం పోలీస్ శాఖ వారు ప్రభుత్వ ఆస్తులను దౌర్జన్యంగా ధ్వంసం చేసి వారిపై చర్యలు తీసుకోగలరు. అంతే కాకుండా సంఘటనకు పాల్పడిన వారిని ప్రోత్సహించిన వారిపై రాజ్యాంగ బద్ధంగా చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఆయన వెంట మేయర్ గుండు సుధారాణి, కూడా మాజీ చైర్మన్ సంగంరెడ్డి సుందర్‌రాజ్‌యాదవ్, టీజీపి రాష్ట్ర అధ్యక్షుడు మర్రి యాదవరెడ్డి, పశ్చిమ కోఆర్డినేటర్ జనార్ధన్‌గౌడ్ కార్పొరేటర్లు, నాయకులు పాల్గొన్నారు.

# బాలికలు దేన్నైనా సాధించగలరు

**మొదటి పేజీ తరువాయి**

మంగళవారం ఖిల్లా వరంగల్‌లోని ఏకశిలా పార్కులో నేక్కొండ, పర్వతగిరి కేజీబీవీ బాలికలకు ర్యాపెల్లింగ్, ట్రీ ల్యాడరింగ్ వంటి సాహసోపేతమైన కార్యక్రమాలపై శిక్షణ ఇచ్చారు. అనంతరం సర్టిఫికెట్ల ప్రదానోత్సవ కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాలికలు వారి భవిష్యత్ తీర్చి దిద్దుటకు వారి ఆత్మస్థైర్యాన్ని పెంపొందించుటకు కేంద్ర ప్రభుత్వం బేటి బచావో, బేటి పడావో కార్యక్రమాన్ని 2015 ప్రారంభించినట్లు తెలిపారు. బాలికలకు సాహసోపేతమైన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం వలన ఇదిసాధ్యం కాదు, అనే దాని నుండి ఏదైనా సాధించగలం అనే ధైర్యాన్ని ఇంటి కార్యక్రమాలు చేయడం వల్ల కలుగుతుందని అన్నారు. కొండను చూసినపుడు పెద్దదిగా కనిపిస్తుంది. కాని ఒక్కొక్క అడుగు వేస్తూ కొండను ఎక్కగలం అనే ధైర్యాన్ని ప్రత్యక్షంగా చూస్తున్నామని కలెక్టర్ ఆనందాన్ని






వ్యక్తం చేశారు. ప్రతి పనిలోనూ ఇదే సంకల్పంతో ముందుకువెళ్లినట్లయితే ఆడపిల్లల ఆత్మస్థైర్యంతో పాటు పట్టుదలతో భవిష్యత్‌కు బాటలు వేస్తాయని కలెక్టర్ అన్నారు. అనంతరం స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి శారద మాట్లాడుతూ బాలికల సంఖ్య తగ్గడం వలన సృష్టి వైపరీత్యాలు సంభవించే ప్రమాదం ఉంటుందని, ప్రతి తల్లిదండ్రి ఆడైనా, మగైనా పిల్లలుగానే చూసే విధంగా మార్పు రావాలని అన్నారు. జిల్లా విద్యాశాఖాధికారి వాసంతి మాట్లాడుతూ బాలికలకు ఆత్మరక్షణ చాలా అవసరం, బాలికలు చదువుతో పాటు సాహసోపేత కార్యక్రమాల్లో పాల్గొనడం వలన వారికి ఆత్మవిశ్వాసం పెరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో 30 మంది నెక్కొండ, పర్వతగిరి కేజీబీవి బాలికలకు కలెక్టర్ సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఖిల్లా వరంగల్ తహసీల్దార్ నాగేశ్వరరావు, పావని, ట్రైనర్ అస్విత, ఆనంద్, విష్ణు, అఖిల్, సంబంధితాధికారులు, బాలికలు పాల్గొన్నారు.

## మాడ వీధుల నిర్మాణ పనులను ప్రారంభించండి

**-ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి**

ప్రభాతవార్త- బాలసముద్రం:



భద్రకాళి ఆలయం మాడ వీధుల పనులను వెంటనే ప్రారంభించాలని వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్‌రెడ్డి అధికారులు ఆదేశించారు. మంగళవారం కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ (కుడా) కార్యాలయంలోని సమావేశ మందిరంలో కూడా వైస్ చైర్మన్ షేక్ రిజ్వాన్ బాషా, ఆలయ అధికారులు, ఇంజనీరింగ్ అధిఆధికారులు, అర్చకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొని సమర్ధ వంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం టెంపుల్ టూరిజాన్ని ప్రోత్సహించడానికి తగు చర్యలు చేపట్టడం జరుగుతుందని, మాడ వీధుల నిర్మాణానికి ప్రభుత్వం రూ.30 కోట్లను మంజూరు చేయడం జరిగిందని, ఆలయం చుట్టూ 60 శాతం నిర్మాణ పనులు చేపట్టడానికి తొలి దశలో భాగంగా రూ.11 కోట్ల పనులకు టెండర్ ప్రక్రియ పూర్తయినందున అట్టి పనులను వెంటనే ప్రారంభించుటకు చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. ఇట్టి కార్యక్రమంఓల కార్పొరేటర్లు శ్రీమాన్, తోట వెంకటేశ్వర్లు, కూడా సిపివో అజిత్‌రెడ్డి, భద్రకాళి ఆలయ ఈవో శేషుభారతి, ఈఈ భీమ్‌రావు, స్మార్ట్‌సిటీ పిఎంసి ఆనంద్‌ఒలేటి, ఆలయ ప్రధాన అర్చకులు భద్రకాళి శేషు, ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలు పరిశీలన

వెంకటాపురం(నూగూరు),డిశంబర్12,ప్రభాతవార్త:



మండల పరిధిలోని ముత్తారం,సీతారాంపురం,తిప్పాపురంలో నూతనంగా ప్రతిపాదించిన పోలింగ్ కేంద్రాలను అదనపు కలెక్టర్(రెవెన్యూ) వేణుగోపాల్ మంగళవారం నాడు పరిశీలించారు.పోలింగ్ కేంద్రాలకి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులకి సూచనలు చేశారు నూతనంగా ఇక్కడ పోలింగ్ కేంద్రాలు ప్రతిపాదించడంలో అయా ప్రాంతాల్లో పోలింగ్‌కి సంబంధించిన ఇబ్బందులపై ఆరా తీసి అక్కడ పోలింగ్ కేంద్రాలు నిర్వహిస్తే చేపట్టాల్సిన ప్రణాళికపై నివేదిక తయారుచేసి ఉన్నతాధికారులకి పంపనున్నట్లు తెలిపారు.అనంతరం అక్కడ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులతో ముచ్చటించారు విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంపుదలకి కృషిచేయాలని మూరుమూల ప్రాంతాలు అయిన ఇక్కడ విద్యార్థులు విద్యలో ముందు ఉండేలా కృషిచేయడంతోపాటు హాజరుశాతం పెంచాలన్నారు అక్కడ విధులు నిర్వర్తిస్తున్న ఉపాధ్యాయులకి సూచించారు ఈకార్యక్రమంలో తాహశీల్దార్ సమ్మయ్య,డిప్యూటితాహశీల్దార్ మహేందర్,ఎంపిడివో బాబు స్థానిక రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళల ప్రయాణ సౌకర్యాలను తనిఖీచేసిన జిల్లా కలెక్టర్

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



ఆర్టీసీ బస్టాండ్‌లో బస్సులో ప్రయాణిస్తున్న మహిళల ప్రయాణ సౌకర్యాలను జిల్లా కలెక్టర్ సిహెచ్. శివ లింగయ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం కలెక్టర్ శివ లింగయ్య ప్రయాణీకులతో మాట్లాడుతూ ఆర్టీసీ అధికారులు అందిస్తున్న సేవల గురించి వివరాలు అడిగి తెలుసు కున్నారు. అదేవిధంగా కండక్టర్‌తో మాట్లాడుతూ మహిళా ప్రయా ణీకులు ఆహ్లాదకరమైన వాతావరణంలో ప్రయాణం కొనసాగించుటకు వారికి సహకరించాలని సూచించారు. ఇప్పటివరకు సుమారు 52వేల మంది మహిళా ప్రయాణీకులు మహాలక్ష్మీ పథకం ద్వారా జిల్లాలో ప్రయాణం కొనసాగించారని తెలిపారు. ఈ తనిఖీల్లో కలెక్టర్ వెంట ఆర్టీసీ డిపో మేనేజర్ వెల్దండ జ్యోత్స్న, సిబ్బంది ఉన్నారు.